Rni Title Code No. TELTEL02115

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 70 మేడ్చల్ మల్కాజ్‌గిరి 2 ఏప్రిల్ 2023 ఆదివారం పేజీలు : 4

### హౌరాలో హింసాకాండపై గవర్నర్‌కు అమిత్‌షా ఫోన్..!

న్యూఢిల్లీ: శ్రీరామ నవమి శోభాయాత్ర సందర్భంగా పశ్చిమబెంగాల్‌లోని హౌరాలో జరిగిన అల్లర్లు, హింసాకాండపై కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా ఆరా తీశారు. బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద్ బోస్, ఆ రాష్ట్ర బీజేపీ చీఫ్ సుకాంత మజుందార్‌కు ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. హౌరాలో రెండు వ ర్గాల మధ్య పెద్దఎత్తున ఘర్షణలు చేలరేగాయి. ఆందోళనకారులు వాహనాలను తగులబెడుతూ, రాళ్లు రువ్వుతూ, దుకాణాలను కొల్లగొడుతూ విధ్వంసం సృష్టించారు. పలు పోలీసు వాహనాలు అగ్నికి ఆహుతయ్యాయి. దీంతో ఘర్షణలు చెలరేగిన ప్రాంతంలో పెద్దఎత్తున పోలీసు బలగాలను మోహరించారు. ఈ నేపథ్యంలో అల్లర్లు జరిగిన ప్రాంతంలో గవర్నర్ పర్యటించనున్నారు. ఇదే సమయంలో అల్లర్లకు దారితీసిన కారణాలు, ప్రస్తుత పరిస్థితిని అమిత్‌షాకు గవర్నర్ ఫోనులో వివరించినట్టు తెలుస్తోంది.

### కోటి మందికి చేరువగా కంటి వెలుగు

హైదరాబాద్: నివారింపదగ్గ అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యం నినాదంతో ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతోంది. ఈ ఏడాది జనవరి 18న, సీఎం కేసీఆర్‌తో పాటు, మరో ముగ్గురు ముఖ్యమంత్రులు అరవింద్ కేజ్రీవాల్, భగవంత్ మాన్, పినరాయ్ విజయన్ చేతుల మీదుగా ప్రారంభమైన కంటి వెలుగు కార్యక్రమం ప్రజల కంటి సమస్యలను దూరం చేస్తోంది. 47 పనిదినాల్లో ఇప్పటి వరకు 96 లక్షల మందికి కంటి పరీక్షలు పూర్తి కాగా, కంటి వెలుగు వడివడిగా కోటికి చేరువ అవుతోంది.

దృష్టి లోపాలు సవరించేందుకు 2018, ఆగస్టు 15న తొలి విడుత కంటి వెలుగు ప్రారంభించారు. మెదక్ జిల్లా మల్కాపూర్ లో ప్రారంబించిన ఈ కార్యక్రమం 8 నెలల పాటు కొనసాగిం ది. కోటి 50 లక్షల మందికి ఉచితంగా కంటి పరీక్షల నిర్వహించి, 50 లక్షల కళ్లద్దాలను పంపిణీ చేయడం జరిగింది. ఇదే స్పూర్తిలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించి కొనసాగిస్తోంది.

# టెన్షన్లో ఆ నేతలు!



## ఆ లిస్టులో మన పేరుందా!?

### డేంజర్ జోన్లో ఇద్దరు మంత్రులు, 25 మంది ఎమ్మెల్యేలు!

హైదరాబాద్ : తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నవేళ రాజకీయ వేడి సెగలు పుట్టిస్తోంది. వచ్చే ఎన్నికల్లో ఎవరికి టికెట్ వస్తుందా? అనే చర్చ అప్పుడే మొదలైంది. అయితే గతంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ 25 మంది ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ఆ తరువాత తన వ్యాఖ్యలు వక్రీకరించారని అన్నారు. కానీ గులాబీ బాస్ నిర్వహించిన పార్టీ సమావేశంలో కొందరు ఎమ్మెల్యేలు పనితీరు మార్చుకోవాలని హెచ్చరించారు. దీంతో ఎర్రబెల్లి చేసిన వ్యాఖ్యలు నిజమేనన్న చర్చ సాగింది. అయితే తాజాగా ఇద్దరు మంత్రులు డేంజర్ జోన్లో ఉన్నట్లు హాట్ హాట్ గా టాపిక్ నడిస్తోంది. ఉత్తర తెలంగాణకు చెందిన ఇద్దరు మంత్రులకు వచ్చే ఎన్నికల్లో టికెట్ అనుమానమేనని మరో మంత్రి తన సన్నిహితులకు చెప్పినట్లు సమాచారం. వచ్చే జనవరికి ప్రభుత్వ గడువు తీరినందున తెలంగాణలో మూడు నెలల ముందే ఎన్నికల వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అధికార బీఆర్ఎస్ తో పాటు ప్రతిపక్షాలు ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి. అయితే అధికార పార్టీలో మాత్రం టికెట్ కోసం ఆశావహులు రోజురోజుకు పెరిగిపోతున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలు మరోసారి టికెట్ కోసం అధినేత మెప్పుకోసం సెగ్మెంట్లలో జోరుగా పర్యటిస్తున్నారు. ఇప్పటి వరకు టికెట్ దక్కనివారు ఈ సారైనా టికెట్ దక్కించుకోవాలని తీవ్ర ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఈ తరుణంలో ఇద్దరి మంత్రులపై కేసీఆర్ కు తీవ్ర వ్యతిరేకత ఉందని మరో మంత్రి తన సన్నిహితుల ద్వారా వాపోయినట్లు తెలుస్తోంది. ఉత్తర తెలంగాణకు చెందిన ఒకరు 2004 నుంచి వరుసగా గెలుస్తూ వస్తున్నారు. మరొకరు 2009 నుంచి ఇప్పటి వరకు ఓడిపోలేదు. దీంతో ఆయా నియోజకవర్గాల్లోని ప్రజలు ఈసారి ప్రతిపక్ష అభ్యర్థిని గెలిపించేందుకు రెడీ అవుతున్నారట.

రహస్యంగా నిర్వహించిన ఓ సర్వే ద్వారా కేసీఆర్ ఈవిషయాన్ని గ్రహించినట్లు తెలుస్తోంది. ఈ సమాచార నేపథ్యంలో కేసీఆర్ ఆ రెండు నియోజకవర్గాల్లో సిట్టింగులకు కాకుండా కొత్తవారికి టికెట్ ఇవ్వనున్నట్లు తెలుస్తోందని చెప్పారు. ఇతర నియోజకవర్గంలో బీజేపీకి చెందిన బలమైన అభ్యర్థులను పార్టీలో చేర్పించుకొని వారికి టికెట్ ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

దీంతో ఆ రెండు నియోజకవర్గాలు బీజేపీకి అవకాశం ఇవ్వకుండా కేసీఆర్ జాగ్రత్తపడుతున్నాడట. ఈ విషయం లీక్ కావడంతో ఉత్తర తెలంగాణకు చెందిన మంత్రుల్లో గుబులు పట్టుకుంది. ఆ ఇద్దరు మంత్రులు ఎవరా? అని ఆరా తీస్తున్నారు. అయితే ఎన్నికల సమయం నాటికి ఎవరా అని తేలిపోనుందని పార్టీ నాయకులు గుసగుసలు పెట్టుకుంటున్నారు. ఇదిలా ఉండగా గతంలో ఎర్రబెల్లి 25 మంది ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఉందని చేసిన వ్యాఖ్యలపై కూడా తీవ్ర చర్చ సాగుతోంది. అందులో తమ పేరు ఉందా? అని చాలా మంది ఎమ్మెల్యేలు ఎంక్వైరీలు పెట్టినట్లు సమాచారం.





బాక్సర్ నిఖత్ జరీన్ ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం గెలుచుకున్న అనంతరం తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ విమానాశ్రయంలో ఆమెను కలిసి సత్కరించారు.

# కాపు ఓటు బ్యాంకును రెడీ చేస్తున్న కేసీఆర్



## స్కెచ్ మామూలుగా లేదుగా..!

హైదరాబాద్ : రాజకీయాల్లో ఏదైనా జరగొచ్చు. దీనికి ఎలాంటి హద్దులు సరిహద్దులు కూడా లేవు. సో.. ఎప్పుడు ఏదైనా జరిగే అవకాశం ఉంది. ఇలానే..ఇప్పుడు ఏపీలోనూ కాపుల పోలరైజేషన్ జరుగుతోందనే టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం కాపులు ఎటు వైపు మొగ్గుతున్నారు..? ఏ పార్టీ వైపు వారు అనుకూలంగా ఉన్నారు? అనే విషయా లు చెప్పడం చాలా కష్టంగా మారింది. వైసీపీవైపు ఉన్నారని గత ఎన్నికలకు ముందు అనుకున్నారు. నిజమే. వారి బలమైన కంచుకోటల్లోనూ వైసీపీ గెలిచింది కనుక.. కాపులు వైసీపీ వైపు ఉన్నారని అనుకు న్నారు.

ఇక కాపులకు ఏమీ చేయడం లేదనే ప్రచారం నేపథ్యంలోనూ.. కాపు రిజర్వేషన్ను తొక్కిపెట్టారనే ఆవేదన ఆందోళన ఉన్న నేపథ్యంలో ఇప్పుడు వైసీపీవైపు కూడా కాపులు లేరు. అలాగని.. జనసేన వైపు మొగ్గు చూపుతున్నారా? అంటే.. అది నామమాత్రంగా కనిపిస్తోంది. పవన్ కళ్యాణ్ నిలకడలేని రాజకీయాలు చేస్తున్నారనే ముద్ర వేయించుకున్నారు. ఇక టీడీపీవైపు చూసేందుకు కూడా కాపులు పెద్దగా ఇష్టపడడం లేదు. కానీ టీడీపీ అధినేత మాత్రం కాపులను మచ్చిక చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇవి ఎంత వరకు సఫలీకృతం అవుతాయో తెలియదు. ఈ గ్యాప్ను గుర్తించిన కేసీఆర్.. చాలా సైలెంట్గా కాపు ఓటు బ్యాంకును తనవైపు తిప్పుకొనే ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఉభయ గోదావరి జిల్లాల్లోనేకాదు.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాపు నేతలతో ఆయన భేటీ అయ్యేందుకు రెడీ అవుతున్నట్టు సమాచారం. ప్రస్తుతం కాపు నేతలను విరివిగా.. బీఆర్ఎస్ వైపు ఆకర్షిస్తుండడం.. వారితో ప్రత్యేక సమావేశలు నిర్వహిస్తుండడం చూస్తే.. కేసీఆర్ సైలెంట్ వ్యూహం అర్థమవుతోందని అంటున్నారు పరిశీలకులు. ఇది రెండు విధాల కేసీఆర్కు ఉపయోగపడేలా కనిపిస్తోందని అంటున్నారు. ఒకటి.. తనకు జనసేన తెలంగాణలో మద్దతిస్తే.. కాపులను ఇక్కడ జనసేన కు మద్దతుగా తీర్చిదిద్దాలని ప్రయత్నం చేయనున్నట్టు సమాచా రం. దీంతో త్వరలోనే కాపులతో కేసీఆర్ ప్రగతి భవన్లో సమావేశం ఏర్పాటు చేసినట్టు అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. మరి ఏం జరుగుతుందో చూడాలి.




# రైతు సంఘటిత శక్తిని ఏకం చేద్దాం..

## దేశంలోని రైతులకు పిలుపునిచ్చిన సీఎం కేసీఆర్



హైదరాబాద్ : దేశంలో రైతు సంఘటిత శక్తిని ఏకం చేద్దామని బీఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. 14 మంది ప్రధానులు మారినా దేశ ప్రజల తలరాత మాత్రం మారలేదు అని కేసీఆర్ పేర్కొన్నారు. మహారాష్ట్ర షెట్కారీ సంఘటన్ రైతు నేత శరద్ జోషి ప్రణీత్ తో పాటు పలువురు రైతు నేతలు బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందరభంగా వారందరికీ సీఎం కేసీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగించారు. బీఆర్ఎస్‌లో చేరిన మరాఠా రైతు సంఘం నేతలకు సాదర స్వాగతం. రైతుల పోరాటం న్యాయబద్ధమైనది. తలచుకుంటే సాధ్యం కానిదంటూ ఏమీ ఉండదు. చిత్తశుద్ధితో పని చేస్తే గెలిచి తీరుతాం. నా 50 ఏండ్ల రాజకీయ అనుభవంలో ఎన్నో అటుపోట్లు ఎదుర్కొన్నాను. తెలంగాణలో ఏం చేశామో మీరంతా ఒకసారి చూడండి. కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించండి అని కేసీఆర్ రైతు నేతలకు సూచించారు. 13 నెలల పాటు దేశ రాజధానిలో రైతులు పోరాడారు అని కేసీఆర్ గుర్తు చేశారు.

నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన రైతులను ఉగ్రవాదులన్నారు.. ఖలీస్తానీలన్నారు.. వేర్పాటువాదులన్నారు. రైతుల పోరాటంతో మోదీ దిగివచ్చి క్షమాపణ చెప్పారు. 750 మంది రైతులు చనిపోతే ప్రధాని కనీసం స్పందించలేదు. మన దేశంలో దేనికి కొదవ లేదు. అయినప్పటికీ రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అని కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడక ముందు రైతులు, చేనేతలు ఆత్మహత్యలు చేసుకునేవారు అని కేసీఆర్ గుర్తు చేశారు. వ్యవసాయాన్ని సుస్థిరం చేశాక రైతుల ఆత్మహత్యలు ఆగాయి. రైతుల గోస చూసి నాకు కన్నీళ్లు వచ్చేవి. దేశంలో 94 లక్షల ఎకరాల్లో వరి పండుతుంది. అందులో 56 లక్షల ఎకరాల వరి తెలంగాణలోనే పండుతుంది అని కేసీఆర్ తెలిపారు.

గరుడ వార్త



# సంపాదకీయం

## మోడీ మన్మోహన్ లలో ఆర్థిక దక్షత ఎవరికుంది అంటే...?

ప్రధాని నరేంద్ర మోడీ ఆర్థిక నిపుణుడు కాదు. ఆయనే స్వయంగా చెప్పుకున్నట్లుగా చాయ్ వాలా నుంచి దేశ ప్రధాని పీఠాన్ని అధిరోహించారు. అదే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆర్థికవేత్త. ఆయన పదేళ్ల పాటు దేశాన్ని ఏలారు. ఆ టైం లో 2008లో ప్రపంచం ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొంది. అయినా సరే మన్మోహన్ దేశం పై ఆ క్రీనీడ పడకుండా నడుపుకుని వచ్చారు. అయితే ఇపుడు అంతకు మించి అన్నట్లుగా ప్రపంచం పరిస్థితి ఉంది. ముఖ్యంగా 2020 2021 2022 ఈ మూడు ఆర్థిక సంవత్సరాలు అత్యంత దారుణంగా ప్రపంచాన్ని నడిపించాయి. ఎన్నో చేదు అనుభవాలను కూడా రుచి చూపించాయి. 2019లో మొదలైన కరోనా మహమ్మారి ఈ రోజు వరకూ తన ప్రతాపం అలా ప్రత్యక్షంగా పరోక్షంగా చూపిస్తూనే ఉంది. మరో వైపు ఉక్రెయిన్ రష్యాల మధ్య యుద్ధం ఏడాదిగా సాగుతోంది. ఈ ప్రభావాలు అన్నీ కలసి ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదేల్ చేసి పారేశాయి. ఎక్కడ చూసినా ఉద్యోగాల కోత సర్వ సాధారణం అయిపోయింది. అదే విధంగా బడా కంపెనీలు సైతం కొలువులు మూసుకున్నాయి. ఉన్న వారికి బయటకు సాగనంపుతూ బడ్జెట్ కోత విధించుకుంటున్నాయి. అనేక దేశాలు ఆర్థిక సంక్షోభాలతో దిక్కులు చూస్తున్నాయి. అంతరాతీయ పరిస్థితులు అన్నీ ఒక్కసారిగా మారిపోవడంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అత్యంత సంక్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొంది అని చెప్పాల్సి ఉంటుంది. ప్రపంచంలో అగ్రశ్రేణి కంపీను సైతం ఉద్యోగాలను కోత విధించి ఎన్నడూ లేని విధంగా సిబ్బందిని సాగనంపాయి. ఈ పరిణామాల నేపథ్యంలో భారత దేశం కూడా ఆర్థికంగా సతమతం అయిందనే చెప్పాలి. ఇదే పరిస్థితులలో ద్రవ్యోల్బనం చేత చిక్కి అనేక దేశాలు విలవిలలాడుతున్నాయి. చాలా దేశాలలో వస్తువుల ధరలు ఆహారం ధరలు బాగా పెరిగిపోయాయి. ఆదాయం కన్నా ఖర్చులు అధికమయ్యాయి. నిత్యావసరం అయిన ఇంధనం ధరలు కూడా బాగా పెరిగాయి. ఇక భారత్ లో ఆ ప్రభావం బాగా కనిపించింది. భారత్ దిగుమతుల బిల్లు దారుణంగా పెరిగింది. కేవలం గడచిన ఒక్క ఏడాదిలో భారత్ లో ఎగుమతుల శాతం 12.2 గా క్షీణత నమోదు అయింది. అలాగే డిసెంబర్లో వాణిజ్య లోటు రూ. 1.94 లక్షల కోట్లుగా ఉంది. దీన్ని ఎలా లెక్కిస్తారు అంటే మనం దిగుమతి చేసుకున్న వస్తువులు ఎక్కువ అయి ఎగుమతు చేసేవి తక్కువ కావడం నుంచి అన్న మాట. అలా వాణిజ్యం లోటు బాగా పెరిగిపోయింది అని అంటున్నారు. ఇలా అన్ని విధాలుగా ఇబ్బందులు ఉన్నా ఆసియా ఖండంలోనే ఈ రోజుకీ భారత్ గట్టిగా నిలబడింది. పక్కన ఉన్న ఇతర దేశాలు ఆకలితో అల్లాడుతూంటే భారత్ మాత్రం స్థిరంగానే ఉంది. దాంతో తాజాగా ఆర్థిక వ్యవస్థ మోడీ మన్మోహన్ సింగ్ ల ఏలుబడిలో ఎవరి హయాంలో స్థిరంగా బాగా ఉంది అని ప్రముఖ వార్తా సంస్థ నిర్వహించిన సర్వేలో మోడీకే జనాలు జై కొట్టారు. ఏకంగా 51 శాతం మంది మోడీ ఆర్థిక వ్యవస్థ భేష్ అన్నారు. కేవలం 36 శాతం మంది మాత్రమే మన్మోహన్ సింగ్ కి ఓటేశారు. 13 శాతం ఏమీ చెప్పలేమని అన్నారు. నిజానికి భారత్ లో ఆర్థిక వ్యవస్థను మోడీ బాగానే హ్యాండిల్ చేశారని అంటున్నారు. ఇక మోడీ రెండవసారి ప్రధాని అయిన తరువాత ప్రవేశపెట్టబోయే చిట్టచివరి పూర్తి స్థాయి బడ్జెట్ మరి కొద్ది రోజులలో ఏమి చెబుతుందో చూడాలి ఈ రోజు ప్రపంచం అత్యంత సంక్లిష్టపమిన పరిస్థితుల నేపథ్యంలో ఉన్న వేళ మోడీ బడ్జెట్ దేశానికి ఏ రక్మైన దశ దిశ చూపుతోంది అన్నది కూడా చూడాల్సి ఉంది.

# ఎదురిచ్చినా.. బెదురే!



సంగారెడ్డి :'మా అల్లుడు, వాళ్ల తల్లిదండ్రులకు ప్రభుత్వాసుపత్రిలో కాన్పు చేయించడం ఇష్టంలేదు. అక్కడ సౌకర్యాలు సరిగ్గా ఉండవన్న కారణంతో ప్రైవేటులోనే కాన్పు చేయించ మన్నారు. అంతేకాదు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తే అక్కడ సిబ్బంది నోటికి వచ్చినట్టు మాట్లాడతారు. అందుకే మాకు స్థోమత లేకపోయినా రూ.30వేలు ఖర్చు పెట్టి మరీ ప్రైవేటు ఆసుపత్రిలోనే కాన్పు చేయించాల్సి వచ్చింది.' – ఓ గర్భిణి తల్లిదండ్రులు'మా ఆవిడకు సాధారణ కాన్పు అవదని వైద్యులు చెప్పారు. అందుకే సీజేరియన్‌నే చేయించాలి. పలానా రోజు పలానా సమయం అయితే బిడ్డ పుట్టిన తర్వాత ఎలాంటి శాంతి పూజలు చేయించాల్సిన అవసరం లేదని పురోహితుడు చెప్పారు. ఆ సమయానికి కాన్పు చేయాలంటే ప్రభుత్వ ఆసుపత్రిలో చేయరు. అందుకే ప్రైవేటులో కాన్పు చేయించుకున్నాం'– – ఓ భర్త'నేను గర్భం దాల్చినప్పటి నుంచి ఒకటి రెండుసార్లు మినహా ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం పొందుతున్నా పలానా రోజున డెలివరీ అని డేట్ ఇచ్చారు. కానీ తీరా వారిచ్చిన డెలివరీ సమయానికి వెళితే.. నొప్పులు రావడం లేదు కదా.. ఇంటికి వెళ్లి రెండు రోజులు ఆగాక నొప్పులు వచ్చినప్పుడు రమ్మన్నారు. ప్రసవం కోసమని బయలుదేరి వచ్చాక తర్వాత రమ్మని చెప్పడంతో ప్రైవేటుకు రావాల్సి వచ్చింది.' – ఓ గర్భిణి ఆవేదన ప్రభుత్వం వైద్య సేవల విషయంలో రాజీపడకుండా అధునాతన సౌకర్యా లను సమకూరుస్తూ ప్రభుత్వాసుపత్రులను కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా తీర్చిదిద్దుతోంది. అయితే అన్ని హంగులు కల్పించినా ఎక్కడో ఓచోట సేవల్లో సమస్యలు తలెత్తుతూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే ప్రభుత్వం సర్కారు దవాఖానాల్లో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని సిజేరియన్ల కారణంగా ఆరోగ్యంగానే కాకుం డా ఆర్థికంగానూ నష్టపోతున్నారంటూ ప్రజలకు అవ గాహన కల్పించాలని సంకల్పించింది. ఈ దిశగా యం త్రాంగం అడుగులు వేస్తోంది. కానీ అనుకున్నస్థాయిలో ప్రసవాల సంఖ్య పెరగని పరిస్థితి కనిపిస్తోంది. ప్రభు త్వాసుపత్రుల్లో ఉచితంగా ప్రసవాలు చేయడమే కాకుండా.. వారికి కేసీఆర్ కిట్ కింద కొంత నగదుతో పాటు బిడ్డల సంబంధించిన పలు రకాల సంరక్షణ వస్తు వులను ఎదురిస్తున్నా, ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తు న్నా, గర్భం దాల్చినప్పటినుంచి వారికి పౌష్టికాహారం అందిస్తూ, అవసరం మేరకు వైద్యసేవలు, రక్త, తదితర పరీక్షలను నిర్వహిస్తున్నా ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీ అంటే బెదురు మాత్రం తగ్గడం లేదు. ఖమ్మం జిల్లాలో ఇటీవల నమోదైన గణాంకాలే దానికి నిదర్శనం గా నిలుస్తున్నాయి. ఇటీవల వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించిన సమ యంలో నిర్వహించిన సమీక్షలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరగకపోవడం, సిజేరియన్లు ఎక్కువగా చేస్తుండటంలాంటి అంశా లపై విస్మయం వ్యక్తంచేశారు. దాన్ని సీరియస్‌గా తీసు కున్న ఉన్నతాధికారులు 'ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధా రణ ప్రసవాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిందే. ఏం చేస్తారో తెలియదు. ఎలాంటి చర్యలు తీసుకుంటారో తెలియదు. అలా జరగని పక్షంలో శాఖపర చర్యలు తప్పవు. తగిన ప్రణాళిక ప్రకారం ముందుకువెళ్లాలి' అంటూ జిల్లా ఉన్నతాధికారులు వైద్యశాఖ అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. సిబ్బందిపై పెరిగిన ఒత్తిడి.. ఉన్నతాధికారులనుంచి ఆదేశాలు అందుకున్న సంబం ధిత శాఖ అధికారులు ఎలాంటి కసరత్తు చేయకుండానే నేరుగా క్షేత్రస్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీచేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసలు ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులకు కాన్పులకు రాకపోవడానికి కారణాలేంటి? వారు ఇక్కడి ప్రసవాలంటే ఎందుకు భయపడుతున్నారు? వచ్చిన వారిని సాధారణ ప్రసవాలకు ఎలా సిద్ధం చేయాలి? లాంటి అంశాలపై కసరత్తు చేయడం పక్కన పెట్టి.. ఉన్నతాధికారుల ఆదేశాలివ్వగానే కింది స్థాయి సిబ్బందికి వాటిని జారీచేసినట్టు సమాచారం. వాటిని అమలు చేసే విషయంలో అధికారులు సరైన ప్రణాళిక పాటించకపోవడంతో పాటు క్షేత్రస్థాయి సిబ్బం దిపై ఒత్తిడి పెంచినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాదు ఈ విషయంపై కొందరికి మెమోలు కూడా జారీ చేశారని సమాచారం. అయితే ప్రభుత్వం అంతటి స్థాయిలో వైద్యచికిత్సలు అందించే స్థితిలో ప్రభుత్వ ఆసు పత్రులను తీర్చిదిద్దినా ప్రజల్లో సర్కారు దవాఖానాలపై ఉన్న అపనమ్మకాన్ని మాత్రం దూరం చేయలేకపోతు న్నామనీ, గ్రామీణ స్థాయిలో ఉండే చాలామందిలో ఈ ప్రభుత్వ వైద్య విధానంపై చికిత్స సరిగ్గా ఉండదని కొందరికీ, వైద్య సౌకర్యాలు సరిగ్గా ఉండవని మరి కొందరికీ అపోహలు ఉండటంతో ఇక్కడ చికిత్స చేయిం చుకునేందుకు వెనకాడుతున్నారని కొందరు క్షేత్రస్థాయి సిబ్బంది చెబుతున్నారు. అవగాహన కల్పించి కాన్పు కోసం ఆసుపత్రులకు పంపుతున్న సమయంలో నొప్పులు రావడంలేదంటూ వైద్యులు వారిని వెనక్కి తిప్పి పంపు తుండటం లాంటి కారణాలతో ప్రజలు ప్రైవేటుకు వెళ్తు న్నారని చెబుతున్నారు.కిందిస్థాయిలో అవగాహన కల్పిం చినట్టుగానే కాన్పు అయ్యేవరకు వారికి సరైన స్థితిలో ఆసుపత్రుల్లో సౌకర్యాలు కల్పిస్తే ప్రభుత్వంలో కాన్పులు పెంచొచ్చన్న వాదన వినిపిస్తోంది. దానికి సంబంధించి లోపాలపై సమీక్షలు నిర్వహించాలని వారు కోరుతున్నారు. సిజేరియన్లు పెరగడానికి కారణాలివేనా?ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవానికి వచ్చిన వారికి డెలివరీ చేసేందుకుగాను సీనియర్ వైద్యులు సమయా నికి అందుబాటులో ఉండటంలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తీరా వారు వచ్చే సమయానికి ప్రసవానికి వచ్చిన గర్భిణికి నొప్పులు తీవ్రం కావడం.. తప్పనిసరి పరిస్థితుల్లో ఆపరేషన్ చేయడం జరుగుతోందన్న వాదన వినిపిస్తోంది. అంతేకాదు కొందరు వైద్యులు తాము ఉన్న సమయంలోనే డెలివరీలు చేయాలన్న ఉద్దేశంతోనూ ఉన్నవారందరికి సాధారణ కాన్పులు కోసం ఆగకుండా ఆపరేషన్లు చేస్తున్నారన్న వాదన వినిపిస్తోంది. ఇక ఇవన్నీ పక్కనపెడితే ప్రభుత్వ ఆసుపత్రికి కాన్పుకు వచ్చి న వారికి సాధారణ కాన్పుకోసం వేచిఉండాలని సంబం ధిత గర్భిణి కుటుంబసభ్యులకు సూచిస్తున్నా ఆగకుండా వైద్యులపై ఒత్తిడి తీసుకొస్తున్నారన్న అభిప్రాయం కొందరు వైద్యుల నుంచి వ్యక్తమవుతోంది. మరికొన్ని సార్లు గర్భిణికి నొప్పులు రాకముందే సమయం ఇచ్చా రని ఆసుపత్రికి వస్తున్నారని, వారిని నొప్పులు వచ్చిన పుడు తీసుకురమ్మని చెబితే వినకుండా ప్రైవేటుకు వెళ్తున్నారని, ఆ క్రమంలోనే తమవద్దే ఆపరేషన్ చేస్తు న్నారని సమాచారం. హోదా కోసం కొందరు.. మూఢనమ్మకాలతో మరికొందరు..ప్రైవేటు ఆసుపత్రుల్లో కాన్పులకు మొగ్గుచూపుతున్న వారిలో అత్యధికంగా తమ హోదాను చాటుకోవడం కోసం, మూఢనమ్మకాలతో ఉన్నవారే ఉంటున్నట్టుగా తెలుస్తోంది. తమ భార్యకు అత్యాధునికమైన వైద్యం అందాలని, ఊరిలో ఎవరైనా ఎక్కడ డెలివరీ చేయిస్తు న్నారని అడిగితే ప్రభుత్వ ఆసుపత్రిలో అని చెబితే తమ కు చిన్నతనంగా ఉంటుందన్న అభిప్రాయంతో కొందరు ప్రైవేటులోనే డెలివరీలు చేయించేందుకు సిద్ధపడుతు న్నారు. దాంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీకి తీసుకెళ్తే అక్కడ జరగకూడనిది ఏదైనాజరిగితే బంధు వుల దగ్గర, గ్రామస్థుల దగ్గర తలెత్తుకోలేమన్న భయం తో మరికొందరు నగదు వెచ్చిచ్చేందుకు వెనకాడటం లేదు. మరికొందరు తమ కూతురు మెట్టినిల్లు వారు చెప్పినట్టుగా జరగాలంటూ తమకు స్థోమత లేక పోయినా ప్రైవేటులోనే ప్రసవానికి తీసుకెళ్తున్నారు. ఇంకొందరు అయితే వారు చెప్పిన సమయానికే డెలివరీ చేయాల్సి రావడంతో ప్రైవేటును ఆశ్రయిస్తున్నారు. దాన్నే అదునుగా చేసుకుంటున్న పలు ప్రైవేటు ఆసుపత్రుల వారు అందినకాడికి దండుకుని కోతలు కోసి కాన్పులు చేస్తున్నారు. ప్రైవేటులో కాసుల కోసం సిజేరియన్లు చేసేవారు కొందరయితే సాధారణ కాన్పులు చేసిన అనం తరం కలిగే ఇబ్బందులు ఎందుకులే అని ఇంకొందరు, తమ వద్ద సౌకర్యాలు లేక మరికొందరున్నారు. సాధారణ ప్రసవాలు 10శాతం పెరిగాయిడాక్టర్ మాలతి, ఖమ్మం డీఎంహెచ్‌వోసాధారణ ప్రసవాలతో తల్లీ బిడ్డ చాలా ఆరోగ్యంగా ఉంటారు. కొద్దిరోజులుగా సాధారణ ప్రసవాలపై ప్రత్యేక దృష్టి పెట్టి.. వాటివల్ల కలిగే ప్రయోజనాలపైృరక్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా ప్రతీగర్భిణికి అవగాహన కల్పిస్తున్నాం. ఫలితంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో 10శాతం సాధారణ ప్రసవాలు పెరిగాయి. ప్రైవేటు ఆసుపత్రుల్లోనూ ప్రసవా లపై దృష్టి కేంద్రీకరించాం. ప్రైవేటు ఆసుపత్రుల్లో సిజేరి యన్ చేయాల్సి వస్తే కారణాలేంటి అనే విషయంపై కూడా ఆడిటింగ్ నిర్వహిస్తాం. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతులు కార్పొరేట్ స్థాయిలో చాలా మెరుగ్గా ఉన్నాయి. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలపై అపోహలు వదిలి మెరుగైన వైద్య సేవలు పొందండి.

## 'మన ఊరు-మన బడికి' 441 పాఠశాలలు




సంగారెడ్డి : "మన ఊరు-మనబడి" కార్యక్రమ అమలుకు సంగారెడ్డి జిల్లాలో 441 పాఠశాలలను జిల్లా యంత్రాంగం ఎంపిక చేసింది. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనూ వసతులు సమకూర్చడం, ఆంగ్ల మాధ్యమంలో బోధన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. అందులో భాగంగా జిల్లాలో ఉన్న 1,262 వివిధస్థాయిల పాఠశాలలకుగాను తొలివిడతలో 35 శాతం మేర 441 పాఠశాలలను ఎంపిక చేశారు. 860 ప్రాథమిక పాఠశాలలో 256, 191 అప్పర్ ప్రైమరీ పాఠశాలల్లో 61, 211 ఉన్నత పాఠశాలల్లో 124 స్కూళ్లను ఎంపిక చేశారు. ఎంపిక చేసిన ఆయా పాఠశాలల్లో వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి వసతులన్నీ కల్పించడంతో పాటు ఉపాధ్యాయులకు ఇంగ్లిష్ బోధనలో శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిసింది.కనీస వసతుల కల్పనమనఊరు-మన బడి కార్యక్రమంలో ఎంపికైన పాఠశాలలకు పన్నెండు రకాల వసతులను సమకూర్చాలని ప్రభుత్వం ఆదేశించింది. ఆయా పాఠశాలల్లో టాయ్‌లెట్లు, విద్యుద్దీకరణ, తాగునీటి వసతి, విద్యార్థులకు సిబ్బందికి ఫర్నీచర్, గ్రీన్‌చాక్ బోర్డులు, కిచెన్ షెడ్లు, పాత గదుల స్థానంలో కొత్త తరగతి గదుల నిర్మాణం, ఉన్నత పాఠశాలల్లో డైనింగ్ హాళ్లు, ఇతర చిన్న చిన్న మరమ్మతులను వేసవి సెలవులు అయిపోయేలోగా పూర్తిచేసి, డిజిటల్ బోధనకు అనుగుణంగా తీర్చిదిద్దాలి. ఈ మేరకు జిల్లా యంత్రాంగం అవసరమైన కసరత్తు మొదలుపెట్టింది. వీటికి అవసరమైన నిధులను ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో విద్యాశాఖకు రూ.3497.62 కోట్లను కేటాయించింది. జిల్లాకు ఏ మేరకు కేటాయింపులు ఉంటాయనేది త్వరలో వెల్లడవుతాయి.

పనులకు మార్గదర్శకాలుఎంపిక చేసిన పాఠశాలల్లో జరిపే మరమ్మతులకుగాను ప్రభుత్వం మార్గదర్శకాలను సూచించింది. అన్నిపనులను పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్‌ఎంసీ) ద్వారానే జరపాలని పేర్కొన్నది. దాతలు ఎవరైనా తరగతిగది నిర్మాణానికి రూ.10 లక్షలు ఇస్తే ఆ గదిపై వారి పేరును పెట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. దాతలు, సీఎసఆర్ నిధులతో పాఠశాలలకు మరమ్మతులు జరిపేటప్పుడు వీటికి వేర్వేరు ఖాతాలను తెరవాలని కూడా సూచించింది. ఒకే ప్రహరీలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలుంటే మన ఊరు-మనబడి కార్యక్రమానికి ఎంపిక చేసి కార్పొరేట్ స్థాయిలో పాఠశాలలను తయారు చేయాలని ప్రభుత్వం సూచించింది.

సాంకేతిక అనుమతులుఎంపికైన పాఠశాలల్లో మరమ్మతులు, తదితర వసతుల కల్పనకు సాంకేతిక అనుమతి ఇచ్చే అధికారుల వివరాలను కూడా ప్రభుత్వం నిర్దేశించింది. రూ.30లక్షల వరకు చేపట్టే పనులకు డిప్యూటీ ఈఈ, రూ.30లక్షల నుంచి 50 లక్షల వరకు ఈఈ, రూ.50లక్షల నుంచి రూ.2 కోట్ల వరకు ఎస్‌ఈ, రూ.2 కోట్లపైన చేపట్టే పనులను చీఫ్ ఇంజనీర్ సాంకేతిక అనుమతి తీసుకుని పనులు జరపాలని ప్రభుత్వం సూచించింది.

# పిల్లలూ.. కథ రాస్తారా..!

నిర్మల్ : విద్యార్థుల్లోని ఆలోచనశక్తిని, సృజనాత్మకతను తట్టిలేపేందుకు విద్యాశాఖ చర్యలు చేపట్టింది. కరోనా కారణంగా దాదాపు రెండేళ్లు బోధన కుంటుపడింది. చాలామందిలో అభ్యసన సామర్థ్యాలు సన్నగిల్లాయి. పరిస్థితిలో మార్పు తీసుకొచ్చేందుకు, పిల్లల్లో నైపుణ్యాలను పెంచేందుకు ప్రత్యేకంగా 100 రోజుల పాటు అమలుచేసేలా 'రీడ్' కార్యక్రమానికి రూపకల్పన చేశారు. ఫిబ్రవరి 1 నుంచి ఇది అమలవుతోంది. ఇందులో భాగంగానే కథల పోటీ నిర్వహించాలని నిర్ణయించారు.

అన్ని యాజమాన్యాలకు అవకాశం..తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో విద్యాశాఖ చేపట్టిన ఈ పోటీల్లో ప్రభుత్వ బడుల్లో చదువుతున్నవారే పాల్గొనాల్సి ఉంటుందనే అనుమానాలుంటాయి. కానీ.. ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలన్నింటికీ ఇందులో అవకాశం కల్పించారు. 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు



ఎవరైనా పాల్గొనవచ్చు విద్యాశాఖతో కలిసి ఈ పోటీలను నిర్వహిస్తోంది. మన ఊరు- మన చెట్లు అనే అంశంపై మార్చి 4న మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు పోటీ జరుగుతుంది.

నచ్చినభాషలో..పుస్తకాల్లో చూసిన, చదివినవి కాకుండా సొంత ఆలోచనలతో కథ రాయాల్సి ఉంటుంది. దీనివల్ల చదవడం, రాయడంపై ఆసక్తి పెరుగుతుంది. భాషాపరిజ్ఞానం వికసిస్తుంది. పాల్గొనే విద్యార్థులు తెలుగు, ఆంగ్లం, ఉర్దూ మాధ్యమం ఏదైనా ఎంచుకోవచ్చు లిపిలేని భాషైనా దాన్ని తమకు నచ్చిన లిపిలో రాయొచ్చు లంబాడా, ఎరుకలి, కోయ.. తదితర భాషలకు సరైన లిపి ఉండదు. ఆ భాషలో కథ రాయాలనుకున్న విద్యార్థి తమకు తెలిసిన లిపిలో అంటే.. తెలుగు, హిందీ, ఇంగ్లీష్.. ఇలా దేన్నైనా ఎంచుకోవచ్చు ఎన్ని పేజీలనే విషయమై ప్రత్యేకంగా నిబంధనేదీ లేదు. వచ్చిన ఆలోచనలకు స్వేచ్ఛగా అక్షర రూపమిస్తే సరిపోతుంది. మిత్రులు, సహచరులతో మాట్లాడినట్లుగా కథ రాస్తే చాలు.

విజేతలకు బహుమతులు..మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లోనూ విధిగా పోటీలు నిర్వహించాలని ఇప్పటికే ఉన్నతాధికారులు ఆదేశించారు. ప్రతీ మండలం నుంచి జిల్లా విద్యాశాఖకు కథలు చేరాలని సూచించారు. ఒక్కో మండలం నుంచి ప్రతీ భాషలో అయిదు చొప్పున కథలను ఎంపిక చేసి మార్చి 7 లోపు జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి మెయిల్ చేయాలి.

అందరూ స్పందించాలి : డా.ఎ.రవీందర్‌రెడ్డి, జిల్లా విద్యాధికారి కథల పోటీల్లో విద్యార్థులు ఎక్కువమంది పాల్గొనేలా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు చొరవ చూపాలి. విద్యార్థి రాసిన కథతో పాటు ప్రధానోపాధ్యాయుడి ధ్రువీకరణ పత్రం విధిగా జతచేయాలి. మండలంలోని పాఠశాలల నుంచి సేకరించిన కథలను మండల విద్యాధికారులు ప్రత్యేక కమిటీచే స్క్రూటినీ చేయించాలి. తెలుగు, ఆంగ్లం, ఉర్దూ, హిందీ.. ఇలా ఒక్కో భాష నుంచి అయిదేసి ఉత్తమ కథలను గుర్తించాలి. వాటి హార్డ్‌కాపీలు, సాఫ్ట్‌కాపీలను జిల్లా కార్యాలయంలో అందించాలి.

# తగ్గని వేగం

కరీంనగర్ : అతి వేగంతో వెళుతున్న వాహనాలకు జరిమానాలు విధిస్తున్నా.. వాహనదారుల్లో మార్పు రావడం లేదు. ప్రమాదాల జోరు పెరుగుతుండగా.. ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. ఈ ఏడాది మొదటి నెలలో గతానికి మించి రోడ్డు ప్రమాదాలు జరిగాయి. అవగాహన పెంపొందిస్తున్నామని పోలీసులు చెబుతున్నా.. ప్రయాణంలో వేగం మాత్రం తగ్గడం లేదు.

దండిగానే నమోదు..!జిల్లాలో ప్రధాన రహదారులపై సగటున రోజుకు వందకుపైగా వాహనాలకు జరిమానా విధిస్తున్నారు. ఇతర మార్గాల్లో దృష్టి పెడితే ఈ సంఖ్య ఎక్కువగానే ఉండే వీలుంది. ప్రస్తుతం రెండు స్పీడ్‌గన్‌లతో అటు హైదరాబాద్ మార్గంతోపాటు ఇటు గోదావరిఖని మార్గంలో వేగాన్ని అంచనా వేస్తున్నారు. ఈ రహదారులపై చాలాచోట్ల 40-80 కి.మీ వేగంలో వెళ్లాలనేలా రహదారి నిబంధనల్ని నిర్ణయించారు. చాలా మంది తమ వాహనాలను గంటలకు 100 కి.మీకు పైగా వేగాన్ని దాటేస్తూ స్పీడ్‌గన్‌కు చిక్కుతున్నారు. ఈ ఏడాదిలో 45 రోజుల వ్యవధిలోనే 5,162 కేసులు నమోదయ్యాయి. మితిమీరిన వేగంతో వెళ్లినందుకు ఒక్కో వాహనానికి రూ.1035 జరిమానాగా



విధిస్తున్నారు. రూ.53.42 లక్షల జరిమానా విధించారు. ఈ-చలాన్ ద్వారా వేసే ఈ రుసుమును మీ సేవలో చెల్లించాల్సి ఉంటుంది.

అవగాహన ఏదీ?అసలు ఉద్దేశాన్ని పక్కన పెట్టి కేవలం జరిమానాల విధింపునకే పోలీసులు ప్రాధాన్యమిస్తున్నారనే విమర్శలున్నాయి. ఇటు పోలీసులతోపాటు అటు రవాణా శాఖ అధికారులు వేగంగా వెళ్తున్న వాహనాల్ని గుర్తించి వారికి రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాల్సిన అవసరముంది. ప్రమాదాల వల్ల కుటుంబాలకు దూరమైన వారి తీరుని అర్థమయ్యేలా చెప్పడంతోపాటు వేగానికి కళ్లెం వేస్తేనే పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గుముఖం పట్టే వీలుంది.తమ గమ్యస్థానాలను నిర్ణీత సమయంలో చేరుకోవడానికి అతివేగంతో వాహనాలను నడుపుతున్నారు. అదుపు చేయకపోవడంతో ప్రమాదాలు సంభవించిన ఉదంతాలు ఇటీవల పెరిగాయి. కరీంనగర్ పట్టణంలో కారు వేగంగా నడిపిన కారణంగా నలుగురు మహిళలు ఈ ఏడాది జనవరిలో మృత్యువాత పడ్డారు. ఇదే తరహాలో ద్విచక్రవాహనదారులు వేగంగా వెళుతూ ప్రమాదాలను కొనితెచ్చుకుంటున్నారు. సురక్షితంగా వెళ్లాలనే విషయాన్ని విస్మరిస్తున్నారు. మానకొండూర్ పోలీస్ ఠాణా సమీపంలో 2021 నవంబర్ 26న 120 కి.మీ వేగంతో కారు వృక్షానికి ఢీకొనడంతో అందులో ప్రయాణిస్తున్న కరీంనగర్‌కు చెందిన ముగ్గురు సోదరులతో పాటు కారు డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందారు. ఠాణా సమీపంలోనే నెల రోజుల వ్యవధిలోనే మరో రెండు ప్రమాదాలు సైతం అతివేతం, అజాగ్రత్త కారణంగానే జరిగినట్లు పోలీసులు గుర్తించారు.

# సహకారంలో.. వ్యాపారం

నల్గొండ : ఉమ్మడి జిల్లా పరిధిలోని 107 సహకార సంఘాల్లో.. రైతులకు సేవలు అందించడంతో పాటు విజయ సంస్థకు సంబంధించిన నూనెలు, బియ్యం, గోధుమపిండి వంటి ఉత్పత్తులను విక్రయించేందుకు వీలుగా కేంద్రాలను ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి ఇస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో సహకార సంఘాలు ధాన్యం కొనుగోళ్లు, ఎరువులు, విత్తనాలు, పెట్రోలు బంకులు నిర్వహణ ద్వారా ఆదాయాన్ని పెంచుకునే దిశగా ఉన్నాయి. ప్రతి సంఘం పరిధిలో ఒక కామన్ సర్వీస్ సెంటర్లు ఉండేలా ఏర్పాటు చేయాలని నిర్ణయం చారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో ఉన్న 107 సహకార సంఘాలు కంప్యూటీకరణ పూర్తయింది. ఈ క్రమంలోనే కామన్ సర్వీస్ సెంటర్ల ఏర్పాటు సులభతరం కానుంది. ఈ కేంద్రాల నిర్వహణపై డీసీసీబీ అధికారులు సంఘాల వారికి ఇటీవల తెలిపారు. ఆధార్ సవరణలు, బీమా డబ్బుల చెల్లింపులు, పీఎం కిసాన్ యోజన రిజిస్ట్రేషన్, పాన్‌కార్డుకు దరఖాస్తు చేయడం, తపాలా సేవలు వినియోగించుకోవడం వంటివి దాదాపు 300 సౌకర్యాలు అందుబాటులో ఉ



ంటాయి. వీటితో పాటు ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ ద్వారా వంటనూనెతో పాటు 66 రకాల బ్రాండ్ల అమ్మకాలకు సంస్థకు అవకాశం లభిస్తోంది.

ఆదాయ వనరులు పెంచుకునేలా

సహకార సంఘాల పరిధిలో రైతులకు రుణాలివ్వడం, వసూలు చేయడం ద్వారా వచ్చే ఆదాయం సరిపోవడం లేదు. ధాన్యం కొనుగోలు, ఎరువులు విత్తనాల విక్రయాలు కూడా కొనసాగుతున్నాయి. వైర్మన్ల జీతభత్యాలు, సహకార సంఘాల కార్యనిర్వాహణాధికారులు, ఇతర సిబ్బంది జీతాలు ఇవ్వాల్సి ఉంటుంది. కొన్ని చోట్ల ఆదనపు సిబ్బంది కూడా పని చేస్తున్నారు. దీంతో సంఘాల ఆదాయ వనరులు పెంచుకునేలా కార్యాచరణ చేపడుతున్నారు.

సంఘాల ద్వారా విక్రయాలు- మదన్‌మోహన్, సీఈవో డీసీసీబీ నల్గొండ.విజయ ఉత్పత్తులు సహకార సంఘాల ద్వారా విక్రయించేదుకు కార్యక్రమాన్ని రూపొందిస్తున్నాం. కామన్ సర్వీస్ సెంటర్లు వచ్చే నెలలో ప్రారంభం అవుతాయి. మరిన్ని సేవలు సంఘాల ద్వారా అందించే ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# కాలుష్యం తగ్గి.. హరితం సిద్ధించేలా!

జిన్నారం: హైదరాబాద్ మహా నగరానికి చేరువలో జిన్నారం మండలం ఖాజీపల్లిలో 1650 ఎకరాల విస్తీర్ణంలో అడవులు ఉన్నాయి. వాటిని అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే ప్రముఖ సినీ నటుడు ప్రభాస్ దత్తత తీసుకొని రూ.2 కోట్ల విరాళం ఇచ్చారు. అటవీ అభివృద్ధి పనుల్లో భాగంగా సీతూ వాల్ నిర్మాణంతో పాటు మరికొన్ని పనులు చేపట్టారు. ఈ అడవి పరిధి కిష్టాయపల్లి శివారులోని 25 ఎకరాల్లో అరుదైన మొక్కలు నాటారు. ప్రస్తుతం మరో 25 ఎకరాల్లో ఎస్ఎంఎం ప్లాంటేషన్ కోసం పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సుదీర్ఘకాల నిర్లక్ష్యానికి గురైన అడవిలో వివిధ రకాల మొక్కలు నాటి పెంచడమే ప్రభుత్వ లక్ష్యం. ఈ నేపథ్యంలో కథనం.



ఇక్కడే ఎందుకంటే.. ఖాజీపల్లి అటవీ ప్రాంతం కూకట్‌పల్లి, బాచుపల్లి, నిజాంపేట, మియాపూర్, చందానగర్‌తో పాటు.. పటాన్‌చెరు, జిన్నారం మండలాల్లోని పారిశ్రామికవాడలకు అనుకూలమైనది. దీంతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే ఇటు అడవిని రక్షించుకోవడంతో పాటు పారిశ్రామికవాడల నుంచి వెలువడే వాయు కాలుష్యానికి విరుగుడు ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో ఖాజీపల్లి పరిధిలోని కిష్టాయపల్లి ప్రాంతాన్ని ప్రత్యేకంగా ఎంపిక చేసి.. అభివృద్ధి చేస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడి అడవిలో చెట్ల కంటే పిచ్చి మొక్కలే అధికంగా ఉ న్నాయి. వాటిని తొలగించి.. చదును చేసి.. మొక్కలు నాటనున్నారు. వర్షాకాలంలో ఎస్ఎంఎం ప్లాంటేషన్ పేరుతో సుమారు 10 వేల మొక్కలు నాటేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేసి అమలు చేస్తున్నారు. ఇందుకోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని అటవీ రేంజి అధికారి వీరేంద్రబాబు తెలిపారు.

# తగ్గిన కొనుగోలు.. కానరాని కాసులు

గజ్వేల్: జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ(ఏఎంసీ)ల గల్లాపెట్టెలు నిండటం లేదు. రెండేళ్లుగా ఆదాయం అంతంత మాత్రమే వచ్చింది. పంటల దిగుబడి పడిపోవడం, కొందరు ఇతర ప్రాంతాల్లోకి వెళ్లి పంటల విక్రయించుకోవటం కారణంగా ఆదాయం రావటం లేదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ ఏడాది కూడా లక్ష్యం నెరవేరలేదు. పంటలను కొనుగోలు చేసే కేంద్రాలు, వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు కొనుగోళ్ల మొత్తంలో చెల్లించే 1 శాతం ఫీజును మార్కెట్లు తమ ఆదాయంగా పరిగణించుకుని ఆ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, అనుబంధ రంగాల పరిధిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంటారు. గ్రామాల్లో అనుసంధాన రోడ్లు, పశువైద్య శిబిరాలు, మార్కెట్‌యార్డుల్లో వసతుల కల్పన, షెడ్లు, రైతులకు సౌకర్యాలు కల్పిస్తుంటారు. జిల్లాలో మొత్తం 14 మార్కెట్ కమిటీలున్నాయి. 1.50 లక్షల మంది ఏటా రెండు సీజన్లు కలిపి 8.10 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఉత్పత్తులను కొనుగోలు చేస్తోంది. ప్రైవేటు వ్యాపారులు ఉత్పత్తులు కొనుగోలు చేసి ప్రభుత్వానికి సెస్సు చెల్లిస్తుంటారు. గత వానాకాలం సీజన్‌లో ప్రకృతి సహకరించక పంటల దెబ్బతిన్నాయి. దిగుబడి పడిపోయింది. ఎకరాకు 15 క్వింటాళ్లు రావాల్సిన పత్తి మూడు నుంచి ఐదు క్వింటాళ్లకు తగ్గింది. ధాన్యం, మొక్కజొన్నలు, ఇతర పప్పుదినుసు పంటల దిగుబడి రాలేదు. ఈ సారి పత్తికి బహిరంగ మార్కెట్‌లో అధిక ధర లభించటంతో సీసీఐ కొనుగోళ్లు నామమాత్రంగా మారాయి. పంటల ఉత్పత్తి పడిపోవటంతో కొనుగోళు లేక మార్కెట్‌కు రావాల్సిన ఆదాయం సరిగా రాకుండాపోయింది. దీంతో వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధిపై ప్రతికూలత నెలకొంది. ఈ సందర్భంలో ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. బకాయిలు వసూలు చేసి ఈ ఏడాది లక్ష్యాన్ని చేరుకుంటామని జిల్లా ఏడీఎం రియాజ్ పేర్కొన్నారు.

# జల్సాలకు అడ్డొస్తున్నాడని..



నిజామాబాద్ : మద్యానికి బానిసగా మారింది.. జల్సాలకు డబ్బులు అవసరమై వ్యభిచార వృత్తి ఎంచుకుంది.. ఇందుకు అడ్డొస్తున్నాడని కన్న కొడుకునే హతమార్చింది ఓ తల్లి. నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలంలో ఈ దారుణం చోటుచేసుకుంది. స్థానికంగా కలకలం రేపిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను సీఐ నరహరి, ఎస్సై యాదగిరిగౌడ్ వెల్లడించారు. ఇందల్‌వాయి మండలం తిర్మన్‌పల్లికి చెందిన లావణ్యకు నిజామాబాద్ నగర శివారులోని నాగారం పరిధి సంతోష్‌నగర్‌కు చెందిన భరత్‌తో 13 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. మేస్త్రీ పని చేస్తూ గతంలో ఇందల్‌వాయి, కామారెడ్డిలో ఉండేవారు. రెండేళ్లుగా నగర శివారులోని నాగారం పరిధి సంతోష్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. లావణ్య తన కొడుకు రోహిత్(8)ను తీసుకుని ఇంట్లో నుంచి బయటకు వచ్చారు. రాత్రి సమయంలో మరో వ్యక్తితో కలిసి దాస్‌నగర్ సమీపంలోని నిజాంసాగర్ కెనాల్ వద్దకు చేరుకున్నారు. పూర్తిగా మద్యం మత్తులో ఉన్న ఆమె రోహిత్ గొంతునులిమి చంపేశారు. అటుగా వెళ్తున్న వ్యక్తి కెనాల్‌లో బాలుడి మృతదేహం, పక్కనే తల్లి ఉండటాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించారు. అప్పటికీ ఆమె మద్యం మత్తులోనే ఉన్నారు. సమాచారం అందుకున్న భర్త భరత్ అక్కడికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రెండేళ్ల క్రితం చిన్న కుమారుడిని..!

లావణ్య మూడేళ్లుగా జల్సాలకు అలవాటు పడినట్లు భర్త చెబుతున్నారు. రెండేళ్ల క్రితం కామారెడ్డిలో ఉన్నప్పుడు మద్యం మత్తులో ఇలాగే తమ చిన్న కొడునూ చంపేసినట్లు పోలీసుల దృష్టికి తీసుకొచ్చారు. అందుకే అక్కడి నుంచి నిజామాబాద్‌కు మకాం మార్చినట్లు చెప్పారు. నెల రోజుల కిందట గొడవ జరగ్గా.. తనపై బ్లేడుతో దాడి చేసిందన్నారు. పది రోజుల కిందట జాన్కంపేట చెరువు వద్ద రోహిత్‌పై హత్యాయత్నం చేసిందని, స్థానికులు నిలదీయడంతో ఇంటికి వచ్చేసిందని పేర్కొన్నారు.

# యాసంగి కొనుగోళ్లకు సన్నద్ధం



సంగారెడ్డి: యాసంగిలో పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. గత సీజన్‌తో పోల్చితే ఈసారి గణనీయంగా సాగు పెరిగింది. దీంతో ఆ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. గత యాసంగిలో 75వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారు. ఈసారి ఏకంగా 2.07 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాల్సి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. దాదాపు మూడింతల మేర అదనంగా కొనాల్సి వస్తుండటంతో 209 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. గత వానాకాలం మాదిరిగానే ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు. వరి సాగు చేసిన ప్రతి గ్రామంలోనూ కేంద్రాన్ని అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజరు సుగుణాబాయి తెలిపారు. ఏప్రిల్ నుంచి కేంద్రాలకు ధాన్యం రావడం ఆరంభం అవుతుందంటున్నారు. అందుకు తగినట్లుగా సిద్ధమవుతున్నారు. మే నెలలో ఒక్కసారిగా ధాన్యం భారీగా కేంద్రాలకు రానుంది. ఆ సమయంలోనూ సమస్యలు ఉత్పన్నమవకుండా చూస్తే మేలు.


కొరత రాకుండా చూడాలి

ప్రధానంగా ప్రతిసారీ రవాణా సమస్య వస్తుంటుంది. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం రోజుల పాటు కేంద్రాల్లోనే ఉంటుంది. మిల్లుకు తరలించే వరకు రైతుదే బాధ్యత అని నిర్వాహకులు చెబుతుంటారు. దీంతో అన్నదాతలు కేంద్రాల వద్దే పడిగాపులు పడాల్సిన పరిస్థితి. అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసిపోతే వారే నష్టపోవాల్సి ఉంటుంది. ఈ అంశాలన్నీ దృష్టిలో ఉంచుకొని ఈసారి లారీల కొరత తలెత్తకుండా చూడాలి. గన్నీ సంచులు, ధాన్యం శుభ్రపరిచేవి, తేమ కొలిచేవి, తూకం యంత్రాలు... ఇలా అవసరమైన అన్నింటినీ కొనుగోళ్లు మొదలయ్యేలోగా కేంద్రాల్లో అందుబాటులో ఉంచితే సమస్యలు రావు.

ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉండటంతో..

ఈసారి వేసవిలో భానుడు ప్రతాపం చూపుతాడనే అంచనాలున్నాయి. ఈ క్రమంలో కేంద్రాల వద్ద కనీస వసతులు ఏర్పాటు చేస్తే మేలు. తాగునీరు, ఓఆర్ఎస్ పొట్లాలు అందుబాటులో ఉంచాలి. రైతులు, హమాలీలు విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా నీడ ఉండేలా చూస్తే వడదెబ్బ బారిన పడకుండా వారిని కాపాడుకోవచ్చు. దాతలు స్పందించి కొనుగోలు కేంద్రాల వద్ద మజ్జిగ, అంబలి లాంటి వాటిని అందిస్తే అందరికీ ప్రయోజనకరంగా ఉంటుంది. అధికారులు ఈ దిశగానూ వారిని ప్రోత్సహిస్తే మేలు.

# దర్జీలకు అందని కుట్టు కూలీ



సంగారెడ్డి : వచ్చే విద్యా సంవత్సరం(2023-24)కు సంబంధించి ఏక రూప దుస్తుల కోసం వస్త్రం వచ్చేసింది. జూన్ 12న పాఠశాలల ప్రారంభం రోజే విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసేలా విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. ప్రస్తుత(2022-23) విద్యా సంవత్సరానికి సంబంధించిన ఏకరూప దుస్తుల 'కుట్టు' బకాయిలు ఇప్పటికీ దర్జీలకు చెల్లించలేదు. జిల్లాలో మహిళా సంఘాల సభ్యులు, ఏజెన్సీలకు ప్రతి ఏడాది ఏకరూప దుస్తులు కుట్టించే బాధ్యత అప్పగిస్తున్నారు. ఈ ఏడాది వారికి డబ్బులు చెల్లించకపోవడంతో మళ్లీ బాధ్యత ఎలా అప్పగించాలని ప్రధానోపాధ్యాయులు మదన పడుతున్నారు. బకాయిలు చెల్లించకుంటే నిర్వాహకులు ముందుకు రాకపోవచ్చని అభిప్రాయ పడుతున్నారు. ఈ నేపథ్యంలో కథనం.

రూ.98.76 లక్షల బకాయిలు

జిల్లాలో 1 నుంచి 10వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు విద్యాశాఖ ఏటా రెండు జతల ఏకరూప దుస్తులు అందిస్తోంది. ఇందుకు అవసరమైన వస్త్రాన్ని టెస్కో ద్వారా విద్యాశాఖ కొనుగోలు చేసి పాఠశాలలకు పంపిణీ చేస్తోంది. పాఠశాల యాజమాన్య కమిటీ తీర్మానం మేరకు కుట్టించి విద్యార్థులకు అందజేస్తారు. జిల్లాలో 1,23,459 మంది విద్యార్థులకు ప్రస్తుత విద్యా సంవత్సరం రెండు జతల దుస్తులు మహిళా సంఘాల సభ్యులు, దర్జీల వద్ద కుట్టించి విద్యార్థులకు గతేడాది ఆగస్టులో పంపిణీ చేశారు. ఒక్కో జతకు రూ.40 చొప్పున రెండు జతలకు కలిపి రూ.80 కుట్టి కూలీ అందజేయాలి. ఇప్పటి వరకు ఇందుకు సంబంధించిన నిధులు విద్యాశాఖ విడుదల చేయలేదు. రూ.98.76 లక్షల బకాయిలు పేరుకుపోయాయి.

మండలాలకు చేరనున్న కొత్త వస్త్రం

విద్యార్థులకు 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన వస్త్రం మరో నాలుగైదు రోజుల్లో మండల కేంద్రాలకు చేరనుంది. మండల విద్యాధికారులు ఆ వస్త్రాన్ని పాఠశాలలకు పంపించాలి. మహిళా సంఘాల సభ్యులు, దర్జీలతో కుట్టించి జూన్ మొదటి వారం వరకు పాఠశాలలకు అందించాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. పాత బకాయిలే చెల్లించలేదని.. కొత్తది ఎలా కుట్టించాలని ప్రధానోపాధ్యాయులు చెబుతున్నారు.

నాలుగైదు రోజుల్లో విడుదలఏకరూప దుస్తులకు సంబంధించిన కుట్టు కూలీ నిధులు విడుదల చేయాలని ప్రధానోపాధ్యాయులు కోరారు. తాము కూడా ఉన్నతాధికారులకు విన్నవించాం. నాలుగైదు రోజుల్లో ఈ నిధులు నేరుగా పాఠశాలల ఖాతాలో జమయ్యే అవకాశం ఉంది. - వెంకటేశం, సెక్టోరియల్ అధికారి.

# మంత్రి ఆదేశించినా.. అధికారుల నిర్లక్ష్యం

సంగారెడ్డి: జాతీయ రహదారి 65 పక్కన ప్రవహిస్తున్న మురుగు కాలువలను తలపిస్తోంది. దీనివల్ల రోడ్డు కుచించుకుపోవడంతో పాటు ప్రమాదాలు పెరుగుతున్నాయి. ప్రధానంగా ద్విచక్రవాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈనెల 6న సంగారెడ్డి పర్యటనకు వచ్చిన మంత్రి హరీశ్‌రావు ఈ విషయాన్ని గమనించారు. తక్షణం సమస్య పరిష్కరించాల్సిందిగా పంచాయతీ, పురపాలిక అధికారులను ఆదేశించారు. మరోసారి వచ్చేసరికి పూర్తిస్థాయిలో పనులు చేయాలని స్పష్టం చేశారు. అధికారులు కొన్ని చోట్ల మొక్కుబడిగా పనులు చేసి మధ్యలోనే వదిలేశారు. ఇప్పుడు పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. మురుగు ప్రవహించేందుకు పైపులు వేయాల్సిన అధికారులు చాలా చోట్ల తవ్వి అలాగే ఉంచారు. రోడ్డుపై పోసిన మట్టికుప్పల వల్ల ప్రమాదాలు జరిగే ఆస్కారమేర్పడింది. కంది చౌరస్తా దాటిన తర్వాత నుంచి పోతిరెడ్డిపల్లి చౌరస్తా వరకు వాహనదారులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణించాల్సి వస్తోంది. ఈ మధ్యదూరంలో రెండు చోట్ల మలుపులు తీసుకునే అవకాశం ఉంది. వాహనాల వేగం తగ్గించేందుకు వీలుగా సూచికలు, ఏర్పాట్లు ఉండాలి. ఈ దిశగా ఎలాంటి చర్యలు లేవు. ఇటీవల సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజ్ కుమారుడు ప్రశాంత్ ఈ మార్గంలోనే మృత్యువాతపడ్డారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వచ్చిన మంత్రి హరీశ్‌రావు దృష్టికి అక్కడే ఉన్న కొందరు ఈ విషయాన్ని తీసుకెళ్లారు. ఈ రోడ్డుకు ఇరువైపులా ఇసుక వ్యాపారం చేస్తున్నారు.

# రాచబాటలో సమస్యల మేట

నల్గొండ : విస్తరించిన 65వ నెంబరు జాతీయ రహదారిపై ఉమ్మడి జిల్లాలో పలుచోట్ల చేయాల్సిన పనులు నేటికీ అసంపూర్తిగా వదిలేశారు. దీంతో వాహనాదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామ శివారులోని నకిరేకల్ బైపాస్ జంక్షన్ వద్ద అండర్ నిర్మించాలని ప్రతిపాదించినా ఆచరణలోకి రాలేదు. మల్లన్నగుట్ల వద్ద ప్రమాదకర కూడలిలో అండర్‌పాస్ నిర్మించాలని స్థానికులు పదేళ్లుగా అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. కొర్లపహాడ్, కేతేపల్లి, చీకటిగూడెం, ఉప్పలపహాడ్ గ్రామాల బస్‌స్టేజీల వద్ద జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ ప్రతిపాదించిన పనులు ప్రారంభానికి నోచుకోలేదు. రాచబాటలో ప్రతిపాదించిన గ్రామాలలో సర్వీసు రోడ్ల వెంట డ్రైనేజీలను అవసరమైన చోట నిర్మించలేదు. గ్రామాలలో అర్ధాంతరంగా ఆగిపోయాయి. దీంతో వానలు వచ్చిన ప్రతిసారీ ఇళ్లముందు వర్షపు నీరు నిలుస్తోంది.

ఉమ్మడి జిల్లాలో ఇబ్బంది

ఉమ్మడి జిల్లాలో చౌటుప్పల్, చిట్యాల, నార్కట్‌పల్లి, కట్టంగూర్, నకిరేకల్, కేతేపల్లి, సూర్యాపేట, చివ్వెంల, మునగాల, నడిగూడెం,



కోదాడ మండలాల్లోని 31 గ్రామాల్లో సర్వీసు దారులు ఉన్నాయి. వాటివెంట డ్రైనేజీలు, వీధిదీపాలు ఏర్పాటు చేయక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై ప్రమాదాలు జరిగిన సందర్భంలో ఆందోళనలు చేస్తే సంబంధిత అధికారులు, గుత్తేదారులు హామీలు ఇస్తున్నారే తప్ప పనులు మాత్రం చేయడం లేదు. ఉమ్మడి జిల్లాలోని సుమారు పద్దెనిమిది గ్రామాల్లో సర్వీసు రహదారులు అసంపూర్తిగా ఉన్నాయి. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. సర్వీసుదారుల ఉన్న బస్‌షెల్టర్‌లు పల్లెలకు దూరంగా ఉండటంతో అవికూడా నిరుపయోగంగా ఉన్నాయి.

పట్టించుకునే వారు లేరుచెనగోని వెంకన్నగౌడ్, ఇనుపాముల

జాతీయ రహదారి విస్తరణ సమయంలో ప్రభుత్వం, అధికారులు అనేక హామీలు ఇచ్చారు. రహదారి విస్తరణలో స్థానికంగా చేయాల్సి పనులు సూచించాలని గుత్తేదారు సంస్థ, జాతీయరహదారుల అభివృద్ధి సంస్థ వారు కోరారు. వారి సూచనల మేరకు అవసరమైన ప్రతిపాదనలు ఇంజినీరింగ్ నిపుణుల సహకారంతో అందజేశాం. అయినా పట్టించుకునేవారు లేరు. దీంతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు.

మంజూరైతే పనులు చేస్తాంశ్రీధర్‌రెడ్డి, జీఎమ్మార్ అధికారి

జాతీయ రహదారి విస్తరణలో గ్రామాలలో ప్రజలకు అవసరమైన పనులకు ప్రతిపాదనలను ఎన్‌హెచ్‌ఐ అదికారులతో కలిసి మా సంస్థ ప్రతిపాదించింది. ఆయా పనులు జాతీయ రహదారుల విభాగం వారు మంజూరు చేయగానే ప్రారంభిస్తాం.

# ఎస్సారెస్పీలో విద్యుత్తు వెలుగులు

బాల్కొండ : ఎస్సారెస్పీలో ఈసారి జల విద్యుదుత్పత్తి ఆశాజనకంగా ఉంది. ఎగువ ప్రాంతం నుంచి ఇన్‌ఫ్లో కొనసాగుతుండటంతో ఉత్పత్తి నిరంతరాయంగా సాగింది. వానాకాలం జులైలో మొదలైన ఉత్పత్తి నాలుగు నెలలకు లక్ష్యాన్ని దాటింది. ప్రస్తుతం యాసంగిలో విడుదలయ్యే నీటితో కేంద్రం చరిత్రలోనే రెండో అత్యధికం నమోదు కావడం విశేషం.

జులైలోనే మొదలు..

శ్రీరాంసాగర్‌లో నీటిమట్టం 1060 అడుగుల(30 టీఎంసీలు)కు మించి ఉంటే విద్యుత్తు ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉంటుంది. గతేడాది జులై 10న నీటిమట్టం 1091 అడుగులకు చేరుకోగానే ప్రారంభమైన విద్యుదుత్పత్తి నిరంతరాయంగా కొనసాగుతోంది.

ఉత్తర తెలంగాణ జిల్లాలకు..

జల విద్యుత్తు కేంద్రంలో 4 టర్బైన్లు ఉన్నాయి. ఒక్కోదానికి 2,200 క్యూసెక్కుల నీటిని విడుదల చేసి రోజుకు 9 మెగావాట్లు ఉత్పత్తి చేయొచ్చు. నాలుగింటికి 8,800 క్యూసెక్కులు వదిలితే 36 మె.వాట్లు




తయారవుతుంది. ఎస్కేప్ గేట్ల ద్వారా గోదావరిలోకి నీటిని వదులుతూ కరెంట్‌ను ఉత్పత్తి చేసే అవకాశం ఉంది. 2009 వరకు మూడు టర్బైన్లే ఉండేవి. 2010లో నాలుగోది ఏర్పాటు చేశారు. ఇక్కడి విద్యుత్తును ఉత్తర తెలంగాణ జిల్లాలైన నిజామాబాద్, నిర్మల్ ప్రజలకు అందిస్తున్నారు.

రెండో అత్యధికం నమోదు

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పవర్‌హౌస్ 1988 డిసెంబరులో ప్రారంభమైంది. 1090-91లో మూడు టర్బైన్ల ద్వారా అత్యధికంగా 146.433 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి చేశారు. 1998-99లో రెండో అత్యధికం(137.950 మి.యూ)గా నమోదైంది. ఈసారి(2022-23) ఈ రికార్డును అధిగమించింది. ఈ నెల 29 నాటికి 138.0837 మి.యూ. తయారైంది. 2004-05లో అత్యల్పంగా 1.33 మిలియన్ యూనిట్లు, 2015-16లో అసలే లేకపోవడం గమనార్హం. కేంద్రం చరిత్రలో 100 మి.యూ. దాటడం ఇది 14వ సారి.

అందరి సహకారంతో...- శ్రీనివాసు, డీఈఈ జెన్‌కో, ఎస్సారెస్పీ

ఈ ఏడాది విద్యుదుత్పత్తి ఆశాజనకంగా ప్రారంభమైంది. మొదట్లో మొత్తం నాలుగు టర్బైన్లతో ఉత్పత్తి కొనసాగించాం. ప్రస్తుతం రెండింటితో కొనసాగుతోంది. వరుసగా రెండో ఏడాది 100 మి.యూతో పాటు రెండో అత్యధికం దాటడం సంతోషంగా ఉంది. అధికారులందరి కృషితో ఇది సాధ్యమైంది.

# వైద్యులు కావలెను

దక్ : ఆయుర్వేదం ఒక ప్రాచీన వైద్య విధానం. మనదేశంలో ఆయుర్వేదం 5 వేల ఏళ్లకు పూర్వం నుంచే మొదలైందని పూర్వీకులు చెబుతారు. "ఆయు" అంటే జీవితం. వేద అంటే శాస్త్రం అని అర్థం. ఈ రెండు సంస్కృత పదాల కలయితే ఆయుర్వేదం. వైద్య విధానాల మాదిరిగా కాకుండా ఆయుర్వేద వైద్యం వ్యాధుల చికిత్స కంటే ఆరోగ్యకరమైన జీవనం పైనే ఎక్కువగా దృష్టి పెడుతుంది. అలాంటి ఆయుర్వేద దవాఖానాలు ఇప్పుడు నిర్వీర్యమవుతున్నాయి. డాక్టర్లు లేక ప్రభుత్వ ఆయుర్వేద దవాఖానాలు మూతపడుతున్నాయి. ఆయుర్వేద వైద్యంపై పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. మెదక్ జిల్లాలో 15 ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రులుంటే కేవలం రెండు చోట్ల మాత్రమే వైద్యులున్నారు. మిగిలిన ఆసుపత్రులకు స్వీపర్లే దిక్కయ్యారు. ఫలితంగా ఆయుర్వేద ఆసుపత్రులు మూతపడే పరిస్థితి ఏర్పడింది.

15 ఆయుర్వేద ఆసుపత్రులు ఇద్దరు డాక్టర్లుమెదక్ జిల్లాలో 15 ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రులున్నాయి. ఇందులో 10 ఆసుపత్రుల్లో డాక్టర్లు లేరు. ప్రతి రోజు ఉదయం స్వీపర్లు రావడం, ఆసుపత్రిని తెరుస్తున్నారు కానీ ఆసుపత్రికి వచ్చే వారికి వైద్య పరీక్షలు చేయడం లేదు. ఎవరైనా మందుల కోసం వస్తే డాక్టర్, ఫార్మసిస్టు లేకపోవడంతో మందులు ఇచ్చే పరిస్థితి లేకుండా పోయింది. ఏడాదికి పైగా వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో ఆసుపత్రులు తెరిచే పరిస్థితి లేదు. జిల్లాలో మెదక్, తూప్రాన్, సర్ధన, రంగంపేట, వెల్మకన్నె, నర్సాపూర్, రత్నాపూర్, వేల్పుగొండ, ముప్పారం, రామాయంపేట, చీకోడ్, ఇబ్రహీంపూర్, శివ్వంపేట, కాగజ్ నగర్, మాసాయిపేటలో ఆయుర్వేద ఆసుపత్రులున్నాయి. వాటిలో తూప్రాన్, హవేళీఘనపూర్ మండలం సర్ధన ఆసుపత్రుల్లో మాత్రమే వైద్యులు ఉన్నారు. కౌడిపల్లి మండలం వెల్మకన్నె, కొల్చారం మండలం రంగంపేట, మాసాయిపేట డిస్పెన్సరీలలో ఫార్మసిస్టులు ఉన్నారు. ఎవరైనా ఆసుపత్రికి వస్తే మందులు ఇచ్చి పంపిస్తున్నారు. ఇక మిగిలిన 10 ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది ఎవరూ లేరు. తూప్రాన్ ఆసుపత్రికి ప్రతిరోజు 50 మంది వరకు వస్తుంటారు. సర్ధన డిస్పెన్సరీకి 20 నుంచి 30 మంది వరకు వస్తుంటారు. అమ్మ లాంటి ఆయుర్వేదాన్ని ప్రజలు దూరం చేయవద్దని జిల్లా ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

రిక్రూట్‌మెంట్ పూర్తయితే ఖాళీల భర్తీ – డాక్టర్ రవి నాయక్, రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆయూష్, వరంగల్ చాలా చోట్ల డాక్టర్లు రిటైర్ అయ్యారు. ఆ తర్వాత వైద్యుల నియామకం జరగలేదు. వైద్యుల ఖాళీలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నోటిఫికేషన్ ఇవ్వనుంది. ఆ నోటిఫికేషన్ వస్తే 689 మంది డాక్టర్లు వస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయూష్ విభాగంలో 60 శాతం ఖాళీలు ఉన్నాయి. మందులకు ఎలాంటి కొరతా లేదు. మందులు వృథా కాకూడదని డాక్టర్ ఉన్న ఆసుపత్రుల్లోనే మందులను అందుబాటులో ఉంచాం.

# తేమ తెచ్చిన తంటా

సూర్యాపేట : పేట మార్కెట్‌కు ధాన్యం తీసుకొచ్చిన రైతులకు తేమ తంటాలు తెచ్చిపెడుతోంది. ధాన్యం పచ్చిగా ఉందంటూ వ్యాపారులు కొనుగోలు చేయకపోవడంతో రైతులు మార్కెట్‌లో రోజులకొద్దీ పడిగాపులుపడుతున్నారు. మార్కెట్లలో తేమశాతం నిబంధన లేకపోయినా, వ్యాపారులు తేమశాతం చూసి తక్కువ ధరకు రైతులతో బేరసారాలాడుతున్నారు. దీంతో దిక్కుతోచనిస్థితిలో రైతులు తక్కువ ధరకు ధాన్యం విక్రయించి నష్టపోతున్నారు.సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో 5వేల బస్తాలకు పైగా ధాన్యానికి వ్యాపారులు ధరలు కోట్ చేయలేదు (టెండర్లు వేయకపోవడం). పంటను ఇంటి వద్ద ఆరబోసి మార్కెట్‌కు తీసుకొచ్చినా ధాన్యాన్ని తేమ పేరుతో వ్యాపారులు కొనుగోలు చేయడం లేదని రైతు లు వాపోయారు. మార్కెట్ అధికారులు కూడా ఇబ్బందులను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 5,400 బస్తాల కొనుగోలుకు నిరాకరణసూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌కు 25,154 బస్తాల ధాన్యం వచ్చిం ది. మార్కెట్‌కు వచ్చిన ధాన్యాన్ని పరిశీలించిన కమీషన్‌దారులు వారికి నచ్చిన ధరలను తక్‌పట్టీల్లో రాశారు. తక్‌పట్టీల్లో నమోదు చేసిన ధరల వివరాలను ఖరీదుదారులు ఈ–నామ్ పోర్టల్‌లో కేవలం 19,754 బస్తాల కు మాత్రమే ధరలను కోట్ చేశారు. మిగిలిన 5,400 ధాన్యం బస్తాలకు ఖరీదుదారులు ధరలను కోట్‌చేయలేదు.ధరలు కోట్‌కాని రైతులు కమీషన్‌దారులను నిలదీశారు. అయితే ధాన్యం పచ్చిగాఉందని, తాలు, మట్టిపెళ్లలు ఎక్కువగా ఉండటం వల్లే ధరలను కోట్ చేయలేదని తెలిపారు.టెండర్లలో పాల్గొనని మిల్లర్లు, ఖరీదుదారులుపేట వ్యవసాయ మార్కెట్‌లో వ్యాపార లైసెన్స్ ఉన్న ఖరీదుదారులు మొత్తం 52మంది ఉండగా కేవలం 8మంది మాత్రమే టెం డర్లలో పాల్గొన్నారు. అదేవిధంగా మార్కెట్‌లో వ్యాపార లైసెన్స్ ఉన్న మిల్లర్లు 16 మంది ఉండగా, వారిలో 10 మంది టెండర్లలో పాల్గొన్నారు. లైసెన్స్ ఉన్న ఖరీదుదారులు, మిల్లర్లంతా టెండర్లలో పాల్గొనకపోవడం వల్లే తక్కువ ధరలు కోట్‌చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. మార్కెట్ కొనుగోళ్లలో లైసెన్స్ ఉన్న ఖరీదుదారులు, మిల్లర్లంతా భా గస్వాములు కావాలని కలెక్టర్ ఆదేశించినా పట్టించుకోవడం లేదు.

నష్టపోతున్న రైతులుతేమశాతం 20కంటే ఎక్కువగా ఉందనే సాకు చూపి వ్యాపారులు ధరలను కోట్ చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రు. ధర రాని 100 మంది రైతుల్లో కొంతమంది రాత్రి సమయంలో మా ర్కెట్‌లో ఇబ్బందులు ఉండలేక వ్యాపారులు నిర్ణయించిన రూ.1,400 ధరకు విక్రయించి ఇంటికి వెళ్లారు. మార్కెట్ అధికారుల నిర్లక్ష్యం, వ్యా పారుల తకరారుతో రైతులు గిట్టుబాటు ధర పొందలేకపోతున్నారు.

తిరుమలగిరి మార్కెట్‌కు పోటెత్తుత్తున్న ధాన్యంఒక్క రోజే 7,669 క్వింటాళ్ల ధాన్యం రాకతిరుమలగిరి: వారం రోజుల క్రితం ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించిన తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌కు సోమవారం ఒక్కరోజే 11,984 బస్తాల (7669 క్వింటాళ్ల) ధాన్యం వచ్చింది. వీటిలో ఐఆర్–64రకం 11,086 బస్తాల ధాన్యం ఉంది. మద్దతు ధర రూ.1960 ఉండగా, క్వింటాకు గరిష్ఠంగా రూ.1512, కనిష్ఠంగా రూ.1300 ధర పలికింది. ఆర్ఎన్ఆర్ రకం 890 బస్తాల ధాన్యం రాగా, గరిష్ఠ ధర రూ.1594, కనిష్ఠ ధర రూ.1350 పలికింది. ఎస్ఎం రకం ఎనిమిది బస్తాల ధాన్యం రాగా, గరిష్ఠ ధర రూ.1733 పలికినట్లు మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ తెలిపారు. ముమ్మందు భారీగా ధాన్యం వచ్చే అవకాశం ఉందని మార్కెట్ అధికారులు అంచనా వేస్తున్నారు.పచ్చిగా ఉన్నాయని కొనుగోలు చేయలేదు : భానోతు సైదులు, భీక్యాతండా, మోతె మండలంమార్కెట్‌కు ఆదివారం ఉదయం 30 బస్తాల ఆర్ఎన్ఆర్ రకం ధాన్యం తీసుకొచ్చా. కమీషన్‌దారులు సోమవారం ఉదయం వచ్చి ధాన్యాన్ని పరిశీలించారు. ధాన్యం పచ్చిగా ఉందంటూ ధరను కోట్‌చేయలేదు. దీంతో ఇక్కడే ఉండిపోయా.

తాలు, తేమ ఉందన్నారు : ధరవాత్ నందు, అచ్యాతండా, సూర్యాపేట మండలంమార్కెట్‌కు 12 బస్తాల ధాన్యాన్ని తీసుకొచ్చా. ధాన్యంలో తాలు, తేమశాతం ఎక్కువగా ఉందని వ్యాపారులు ధర నిర్ణయించలేదు.

# అప్‌గ్రేడైనా అందని వైద్య సేవలు..

ఖమ్మం : కల్లూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ప్రభుత్వం 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసింది. దీని తో ఈ ఆసుపత్రి నిర్వహణ బాధ్యతలన్ని ఇకపై రాష్ట్ర ప్రభు త్వం వైద్య విధాన పరిషత్ పరిధిలోకి మారాయి. దీనితో ఈ ఆసుపత్రిలో ఇకపై 30 పడకలుగా చేస్తూ 24 గంటలు పాటు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉ ండడమేకాకుండ ప్రత్యేక వైద్య నిపుణులు ఉంటారని ఈ ప్రాంత ప్రజానీకం ఎంతో ఆశ పడ్డారు. జిల్లాలోని కల్లూరు, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం ప్రా?థమిక ఆరోగ్య కేంద్రాలను అప్‌గ్రేడ్ చేశారు. ఈ ఆసుపత్రులను గత డిసెంబరులోనే వైద్య విధాన పరిషత్ పర్యవేక్షణలో ఉన్నట్లుగా రాష్ట్ర వైద్యశాఖ కమిషనర్ కార్యాలయం నుంచి ఆదేశాలు కూడ అందినాయి. ఇలా మూడు నెలల క్రితం జిల్లా లోని పలు ఆసుపత్రులను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు కూడ సందర్శించి పరిశీలించారు. ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. కాని అందుకు భిన్నంగా ఉన్నతిగా మారిన కల్లూరు వంటి కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌లలో నేటి వరకు నియమించాల్సిన ప్రత్యేక వైద్యనిపుణులు, సిబ్బంది నియామకం జరగలేదు. దీంతో ఈ ఆసుపత్రి నిర్వహణ కూడ ప్రశ్నార్ధకంగా మారింది. గతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఏఎన్ఎంలు, క్రి ంది స్థాయి సిబ్బంది మాత్రమే తాత్కాలికంగా వైద్య సేవలు అందిస్తున్నారు. కాగా కల్లూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు 5 భర్తీ కావాల్సి ఉండగా నేటి వరకు ఒక మత్తు వైద్యుడుని మాత్రం నియమించినట్లు తెలిసింది. ఇంకా నలుగురు ప్రత్యేక వైద్యులతో పాటుగా ఈ ఆసుపత్రిలో పలు క్యాటగిరీల్లో 46 మంది సిబ్బందిని నియమించాల్సి ఉంది.అయితే ఇప్పటి వరకు అందులో 18 మందిని నియమించినట్లు తెలిసింది. ఇంకాను 28 మంది సిబ్బందిని భర్తీ చేయాల్సి ఉంది.

వైద్యులను నియమిస్తేనే మెరుగైన సేవలు..

కల్లూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో సత్వరమే ప్రత్యేక వైద్య నిపుణులను నియమిస్తేనే మెరుగైన వైద్య సేవలు అందుతాయని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే 24 గంటల పాటుగా సేవలు అందేలా తగిన విధంగా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరం ఉంది.

ప్రజా ప్రతినిధులు దృష్టి సారించాలి..

కల్లూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఖాళీగా ఉన్న వైద్యుల, ఇతర కేటగిరి పోస్టుల భర్తీలపై ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకునేలా ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు దృష్టిసారించాలని పలువురు కోరుతున్నారు. అదే విధంగా కలెక్టర్ కూడ స్పందించి తగిన విధంగా చర్యలు తీసుకోవాలిని ఈ ప్రాంత ప్రజ లు కోరుతున్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య చొరవతో కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్నతిగా మారింది, ఈ ఆసుపత్రిలో నెల కొన్న సమస్యలపై ఆయన కూడ దృష్టి సారించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చొరవ చూపాలని పలువురు కోరుతున్నారు.

# కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం



నల్లగొండ : కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం, అధికారులతో మిలాకత్ ఫలితం గా మిషన్ భగీరథ నీళ్ల సరఫరాలో నాణ్యత లోపించిం ది. నీటి శుద్ధికి ఉపయోగించే ఆలం, క్లోరిన్‌లను నాసిరకంతో కొనుగోలు చేసి ప్రభుత్వ నిధులను జేబులకు మళ్లించుకుంటున్నా రు. దీంతో తాగేనీరు చెరువు నీటి మాదిరిగా తయారైంది. పాత పైపులైన్ల మరమ్మతుకన్నా కొత్త లైన్లు వేసేందుకే ప్రైవే టు కాంట్రాక్టర్లు ఆసక్తి చూపుతుండడంతో నిరంతరంగా నీటి సరఫరాకు ఆటంకాలు మొదలయ్యాయి. నెలకు రూ.20వేలు ఒక్కో కార్మికుడికి జీతం చెల్లిస్తున్నట్లు రికార్డులు రాసుకుంటు న్నా కార్మికుడి చేతికి చేరేది మాత్రం రూ.10వేలు. ఇలా మిషన్ భగీరథలో అడుగడుగునా కాంట్రాక్టర్లు కాసులవేటలో పడడంతో తాగునీటిలో నాణ్యత లోపించడంతో పాటు సేవల్లో అంతరాయం నిత్యకృత్యంగా మారింది. కార్మికుల జీవితాలకు భద్రత లేకుండా పోయింది. పెత్తనం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లడంతో అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా ను గతంలో పూర్తిగా ప్రభుత్వమే నిర్వహించేది. అధికారులు, సిబ్బంది బాధ్యతతో మెలిగేవారు. ఎప్పుడైతే ఈ వ్యవస్థను ప్రైవేటుపరం చేశారో కొద్ది కాలానికే ఈ రంగం కుప్పకూలే స్థితికి చేరుకుంటోంది. గతంలో నీటి శుద్ధికి కర్నూల్ నుంచి నాణ్యమైన ఆలం, క్లోరిన్ కొనుగోలు చేసేవారు. వాటితో నీటి శు ద్ధి చేస్తే అడుగు భాగం స్పష్టంగా కనిపించేది. కానీ ప్రైవే టు కాంట్రాక్టర్లు కాసుల కక్కుర్తితో స్థానిక బ్రాండ్లను వినియోగించడం మూలంగా నీటిశు ద్ధి చేసినా తాగునీరు చెరువు నీటిని తలపిస్తున్నాయి. భగీరథ నీళ్లు పసుపు రంగులో కనిపిస్తున్నాయి. నల్లగొండ జిల్లాలోని ఫ్లోరైడ్ పీడి త ప్రాంతాలైన మూడు నియోజకవర్గాల్లో గతేడాదిగా మిషన్ భగీరథ నీళ్లను ఫిల్టర్ చేయకుండా సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది. నిబంధనల ప్రకారం ట్రీట్‌మెంట్ ప్లాంట్ల లో ఫిల్టర్ బెడ్లపైన బ్యాక్టీరియా ఇతర మలినాలను తొలగించి సరఫరా చేయాలి. కానీ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల మరమ్మతు ఉండడంతోపాటు నెలకింద ఫిల్టర్ బెడ్లు కూడా దెబ్బతినడంతో నీటిని యథావి?ధిగా నీటిని సరఫరా చేస్తున్నారు. నల్లగొండ పరిధిలోని పానగల్ ఉదయ సముద్రం రిజర్వాయర్‌లోని ఇన్‌టేక్‌వెల్ నుంచి రా వాటర్ పంపింగ్ చేసి వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లోకి పంపిస్తారు. ఇక్కడ ప్రీక్లోరినేషన్, పోస్టుక్లోరినేషన్ పద్ధతిలో నీటిని శుద్ధిచేశాక వాటర్ స్టోరేజ్ నుంచి గ్రామాలకు తాగునీటిని సరఫరా చేస్తారు. అయితే ఏడాదిగా పంప్‌హౌస్ రిపేర్లు నడుస్తుండడంతో పాటు మరమ్మతుల వల్ల ఫిల్టర్ బెడ్లుబంద్ చేయడంతో నీటి శుద్ధి ప్రక్రియ నిలిచింది. దీనికి బదులు ఆలం క్లోరిన్ కలిపిన నీటినే స్టోరేజ్ పంపు నుంచి సరఫరా చేస్తున్నారు. నీటిలో కంటికి కనిపించని మలినాలను సౌండ్ ఫిల్టర్ బెడ్స్‌పైన తొలగించాల్సి ఉంటుంది. కానీ ఫిల్టర్ బెడ్ల రిపేర్‌తో ఆలం క్లోరిన్ కలిపిన నీటిని ప్రజలు తాగాల్సి వస్తోంది.

ఆ మూడు నియోజకవర్గాలకు శుద్ధిలేని నీరు నల్లగొండ, మునుగోడు, నకిరేకల్ నియోజకవర్గాలకు నీటి ని శుద్ధి చేయకుండానే సరఫరా చేస్తున్నారు. పానగల్‌లోని 59 ఎంఎల్‌డీ (మిలియన్ లీటర్లు ప్రతిరోజు) సామర్థ్యం ఉ న్న ట్రీట్‌మెంట్ ప్లాంట్ నుంచి ఈ మూడు నియోజకవర్గాలకు నీటిని సరఫరా చేస్తున్నా రు. నల్లగొండ మండలం తోపాటు తిప్పర్తి, కనగల్ మండలాలకు మునుగోడు, నార్కట్‌ప ల్లి, చిట్యాల, రామన్నపేట వరకు ఈ ప్లాంట్ నుంచే నీటిని సరఫరా చేస్తున్నారు. ఫ్లోరైడ్ ప్రాంతమైన ఈ మండలాలకు నీటిని శుద్ధి చేయకుండా సరఫరా చేస్తుండడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లోని మోటార్లు రిపేర్‌కు వచ్చి ఏడాది దాటినా, ఇంకా మరమ్మతు పనులు పూర్తి కాలేదు. నెల నుంచి ఫిల్టర్ బెడ్లు కూడా రిపేర్ల పేరుతో మూసివేయడంతో అసలెప్పుడు పూర్తవుతాయో తెలియని పరిస్థితి.

ఆరు నెలలుగా జీతాలు పెండింగ్‌లోనే పంపు ఆపరేటర్లు, ఇతర సిబ్బందికి రికార్డుల ప్రకారం చెల్లించే వేతనాలు, వాస్తవంగా కార్మికుల చేతికి ఇచ్చే మొత్తాల్లో సగానికి సగం దోచుకుంటున్నారు. ఒక ఆపరేటర్‌కు రూ.20వేలు జీతం ఇస్తున్నట్లు రికార్డుల్లో కాంట్రాక్టర్లు నమోదు చేసుకుంటూ ప్రభుత్వం నుంచి బిల్లులు తీసుకుంటున్నారు. వాస్తవానికి రూ.10వేలకు మించి ఇవ్వడంలేదు. ఈఎసఐ, పీఎఫ్ వంటి వాటికి చెల్లించే మొత్తాలను కాంట్రాక్టర్ సగం, ఉద్యోగి సగం చెల్లించాల్సి ఉండగా మొత్తం ఉద్యోగుల చేతినుంచే లాగేసుకుంటున్నారు. నల్లగొండ డివిజన్ పరిధిలో కార్మికులకు ఆరు నెలలుగా జీతాలు పెండింగ్‌లోనే ఉన్నాయి. జీతాలు, ఇతర హక్కుల కోసం ఆందోళనకు పిలుపిస్తే పోలీసుల చేత బలవంతంగా అరెస్టులు, కేసుల వంటి చర్యలకు కాంట్రాక్టర్లు పాల్పడుతున్నారు.

ఆశాజనకంగా భూగర్భజలాలు వానాకాలం సమృద్ధిగా వానలు కురవడం, శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టుల్లో నీటి లభ్యత ఆశించిన మేర ఉండడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భూగర్భజలాలు ఆశాజనకంగానే ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో గతేడాది వర్షాకాలం జూన్‌లో 7.68మీటర్ల లోతుల్లో భూగర్భజలాలు అందుబాటులో ఉండగా, ఏప్రిల్ మొదటి వారంలో పరిశీలిస్తే 6.43మీటర్ల లోతుల్లో నీటి లభ్యత కనిపించింది. అంటే 10 నెలలుగా పరిశీలిస్తే సుమారు ఒక మీటరు మాత్రమే భూగర్భజలాలు లోపలికి వెళ్లిపోయాయి. సూర్యాపేట జిల్లాను పరిశీలిస్తే జూన్‌లో 6.27మీటర్ల లోతున నీరు అందుబాటులో ఉండగా, ఏప్రిల్ మొదటి వారంలో అది 5.61 మీటర్ల లోతునకు నీటినిల్వలు పడిపోయాయి. యాదాద్రి భువనగిరి జిల్లాను చూస్తే జూన్‌లో 8.27మీటర్ల లోతుల్లో నీటి లభ్యత ఉండగా ఏప్రిల్ మొదటి వారంలో 6.57మీటర్ల లోతుల్లోకి నీటి జాడలు పడిపోయాయి. సుమారు 2 మీటర్లు లోపలికి వెళ్లిపోయాయి.

అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంమిషన్ భగీరథ పథకంలో ఆపరేషన్ అండ్ మేనేజ్‌మెంట్ కాంట్రాక్టర్లదే కీలకపాత్ర. అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కవడంతో ఫిల్టర్‌బెడ్లు పంప్‌హౌస్ పనుల్లో ఆలస్యమవుతోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వర్షాకాలంలోనే మరమ్మతులు పూర్తి చేయాల్సి ఉన్నా ఎండాకాలం వచ్చినా పూర్తి కాలేదు. దీనివల్ల గ్రామాల్లో తాగునీటి సమస్య ఎదురవుతోంది. ఫిల్టర్‌బెడ్లు పనిచేయకపోవడంతో రెండు, మూడు రోజులకు ఒకసారి నీరు సరఫరా అవుతోంది. మరమ్మతులు సాకుగా చూపి నీటి సరఫరా ఆపివేస్తే ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందనే ఉ ద్దేశ్యంతో ఫిల్టర్ చేయని నీటినే సరఫరా చేస్తున్నారు. వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను 2005లో ప్రారంభించారు. అప్పటి నుంచి ఫిల్టర్ చేసిన నీటిని గ్రామాలకు సరఫరా చేస్తున్నారు. కానీ ఇప్పుడు అధికారులు మాత్రం అసలు ఫిల్టర్ బెడ్లు అవసరం లేదని చెప్పడం విడ్డూరంగా ఉంది. ఆలం, క్లోరిన్ కలిపిన నీటిని నేరుగా సరఫరా చేయడం వల్ల రోగాలబారిన పడే ప్రమాదం ఉంది.

మరమ్మతులపై పట్టింపేదీ గ్రామీణ మంచినీటి సరఫరా వ్యవస్థ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిన నాటి నుంచి మరమ్మతులు అంటేనే పట్టించుకోవడంలేదు. మునుగోడు, భువనగిరి, చందంపే ట వంటి ప్రాంతాల్లో పైపులు ధ్వంసమైతే తిరిగి మర మ్మ తు చేయడానికి కనీసం 15 రోజుల సమయం పడుతోంది. పాత లైన్లు మరమ్మతులు చేయడం మూలంగా బిల్లుల మంజూరులో ప్రభుత్వం నుంచి జాప్యమవుతుండడంతో కాంట్రాక్టర్లు ఈ పనులపై శ్రద్ధ పెట్టడంలేదు. అదే కొత్త పైపులైన్లకు నిధులు వెంటనే మంజూరవ్వడం, కాంట్రాక్టర్ల కు ఈ పని లాభదాయకం కావడంతో వీటిపైనే ఆసక్తి చూపుతున్నారు. పక్కనే కృష్ణానది ఉన్నా నేరేడుగొమ్ము మండలంలో ఇప్పటికి పైపులైన్ల నిర్మాణం పూర్తికాలేదు. వైజాగ్ కాలనీలో సైతం తాగునీటికి ఇబ్బందులు ఉన్నా యి. కనగల్ మండల కేంద్రంలో భగీరథ పనులు ఇంకా పూర్తికాలేదు. నేరేడుచర్ల మండలంలోని కొన్ని గ్రామాల్లో నేటికి మిషన్ భగీరథ పైపులైన్లు ఏర్పాటు చేయలేదు. నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలంలోని సర్వారం, ఇండ్లూ రు, వెంకటాద్రిపాలెం, రాజాపేట గ్రామాల్లో 15 రోజులకు ఒకసారి తాగునీరు సరఫరా చేస్తున్నారు. శాలిగౌరారం మండలం గురజాల, శాలిలింగోటం, ఆకారం, ఉప్పలంచ గ్రామాల్లో 5 రోజులకోసారి నీటిని సరఫరా చేస్తున్నారు. నకిరేకల్ మునిసిపాలిటీలోనూ పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది. పట్టణంలో 80శాతం ఇళ్లకు తాగునీటిని సరఫరా చేయడంలేదు. చండూరు, మునుగోడు మండలకేంద్రాల్లో కాంట్రాక్టర్లు గుంతలు, కాల్వలు తవ్వి వదిలేశారు. కేతెపల్లి మండలంలో పైపు లీకేజీ సమస్యలు ఉన్నాయి.

కాంట్రాక్టర్ల కక్కుర్తితోనే నాణ్యత లోపిస్తోంది : డి.సత్తయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి , నల్లగొండకాంట్రాక్టర్ల కాసుల కక్కుర్తి మూలంగానే మిషన్ భగీరథ నీటి శుద్ధిలో నాణ్యత లోపిస్తోంది. నాసిరకం ఆలం, క్లోరిన్ వాడడం మూలంగానే ఈ సమస్య తలెత్తుతోంది. ప్రభుత్వ ల్యాబ్‌ల ద్వారా నిత్యం నీటి నాణ్యతను పరిశీలించి చర్యలు తీసుకోవాలి. కానీ అది జరగడం లేదు. కార్మికులకు నెల వారీగా జీతాలు అందడంలేదు. ఆరు నెలలుగా కొన్నిచోట్ల పెండింగ్‌లో ఉన్నాయి. అతి తక్కువ జీతాలిస్తున్నారు.

మూడు, నాలుగు రోజులకు ఒకసారి నీళ్లు : రాములమ్మ, చిత్రియాల, చందంపేట, నల్లగొండ మా ఊరికి మూడు, నాలుగు రోజులకు ఒకసారి నీళ్లు వస్తున్నాయి. వచ్చిన నీళ్లు కూడా సరిపోవడం లేదు. ఎండాకాలం కావడంతో నీటి సమస్య తీవ్రంగా ఉంది. ప్రతిరోజు నీళ్లు వచ్చేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చూడాలి. లేదంటే చిత్రియాలలో మంచినీళ్ల కోసం ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉంటుంది. నీళ్లు సరిపోవడం లేదు : వసుకుల సుధాకర్, దేవరకొండ, నల్లగొండదేవ రకొండ మునిసిపాలిటీ పరిధిలోని పలు కాలనీలకు మూడు రోజులకోకసారి మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నాయి. మధ్యమధ్యలో పైపులు ధ్వంసమయ్యాయి. అయినప్పటికీ మరమ్మతులు చేయడంలేదు. నీరు సరిపోకపోవడంతో కొనుగోలు చేసి నీళ్లను తాగుతున్నాం. వేసవికాలం వల్ల రోజు విడిచి రోజు నీటిని విడుదల చేయాలి.

# టోల్‌గేట్ మూసేస్తారా!?

తూప్రాన్ : భారత జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) హైవేలపై టోల్‌ప్లాజాల మధ్యస్థ దూరం నిర్దిష్టం చేయడంతో కొన్ని టోల్‌ప్లాజాలను మూసేయనున్నారు. రెండు టోల్‌ప్లాజాల మధ్యదూరం 60 కిలోమీటర్లు ఉండాలన్న నిబంధనలతో మార్పులు చోటుచేసుకోనున్నాయి. గతనెల 23న లోక్‌సభలో కేంద్ర ఉపరితలరవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కా రీ చేసిన ప్రకటనతో టోల్‌ప్లాజాల మధ్య దూరం మార్పు చేసుకోబోతుంది. జాతీయ రహదారులపై 60 కిలోమీటర్ల పరిధిలో రెండు టోల్‌ప్లాజాలకు అనుమతిలేదని రానున్న మూడు మాసాల్లో తొలగిస్తామని నితిన్ గడ్కారీ ప్రకటించారు. అయితే హైవే 44 హైదరాబాద్– నాగ్‌పూర్ రోడ్డుపై తూప్రాన్, బిక్‌నూర్ టోల్‌ప్లాజాలపై నిర్వహణపై అనుమా నాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు టోల్‌ప్లాజాల మధ్యస్థ దూరం నివేదికలను పంపినట్లు సమాచారం. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు విస్తరించి ఉన్న హైవే 44 (పాత హైవే 7)ను హైదరాబాద్ – నాగ్‌పూర్ మార్గంలో నాలుగు లైన్ల రోడ్డుగా రంగారెడ్డి జిల్లా బోయిన్‌పల్లి (481.331 కి.మీ.) నుంచి కామారెడ్డి జిల్లా అడ్లూర్‌ఎల్లారెడ్డి (368.255 కి.మీ.) వరకు 113 కిలోమీటర్ల పొడవు విస్తరించారు. మెదక్ జిల్లా తూప్రాన్ మండలం అల్లాపూర్ శివారులో (మనోహరాబాద్) ఏర్పాటైన టోల్‌ప్లాజాను 2009 ఏప్రిల్ 19 అర్ధరాత్రి నుంచి అమల్లోకి తీసుకొచ్చారు. 113 కిలోమీటర్ల పరిధిలో ఒకే టోల్‌ప్లాజా ఉండడంతో మరో టోల్‌ప్లాజాకు అధికారులు నిర్ణయించారు. దీంతో 2016 ఫిబ్రవరిలో కామారెడ్డి జిల్లా బిక్నూర్ వద్ద మరో టోల్‌ప్లాజాను ఏర్పాటు చేశారు. బోయి న్‌పల్లి నుంచి మెదక్ జిల్లా చేగుంట వరకు (481.331 కి.మీ. నుంచి 419.793 కి.మీ.) 61.538 కిలోమీటర్లను మనోహరాబాద్ టోల్‌ప్లాజాగా అల్లాపూర్ శివారులో నిర్వహిస్తున్నారు. మెదక్ జిల్లా చేగుంట (419.793 కి.మీ.) నుంచి కామారెడ్డి జిల్లా అడ్లూర్ ఎల్లారెడ్డి (368.255 కి.మీ.) వరకు 51.538 కిలోమీటర్లకు బిక్నూర్ వద్ద టోల్‌ప్లాజా నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ – నాగ్‌పూర్ హైవే 44 రోడ్డుపై తూప్రాన్ (మనోహరాబాద్) టోల్‌ప్లాజా నుంచి బిక్‌నూర్ టోల్‌ప్లాజా మధ్యస్థ దూరం 50.79 కిలోమీటర్లు. ఇదే మార్గంలో బిక్‌నూర్ టోల్‌ప్లాజా నుంచి ఇందల్వాయ్ టోల్‌ప్లాజా మధ్యస్థ దూరం 63.97 కిలోమీటర్లు. తూప్రాన్, బిక్‌నూర్ టోల్‌ప్లాజాల మధ్య దూరం50.79 కిలోమీటర్లు ఉండటంతో ఏదో ఒక టోల్‌ప్లాజా మూసివేతపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

# పక్కాగా.. కూలీల లెక్క..

నిర్మల్ : వలసలు అరికట్టేందుకు, గ్రామాల్లోని కూలీలకు పనులు కల్పించేందు కోసం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉ పాధి హామీ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. పనులు చేసే కూలీలకు పూర్తి స్థాయిలో న్యాయం చేసేందుకు, పారదర్శకత కోసం సర్కారు శ్రీకారం చుట్టింది. ఇంఉకు ఎన్ఎంఎంఎస్ విధానాన్ని అమలులోకి తీసుకొచ్చింది. పనులకు వచ్చిన వారి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేసే కార్యక్రమాన్ని చేపట్టింది.

పెద్ద మొత్తంలో..

ఉమ్మడి జిల్లాలోని 66 మండలాల్లోని 1,509 గ్రామ పంచాయతీలకు గాను 1,505 గ్రామాల్లో ఉపాధి పనులు ప్రారంభమయ్యాయి. 4,21,435 జాబ్‌కార్డులుండగా, 7,90,430 మంది కూలీలున్నారు. ప్రస్తుతం చెరువులు, కుంటల్లో పూడికతీత పనులు, వ్యవసాయక్షేత్రాలను చదును చేయడం, అటవీ ప్రాంతాల్లో ట్రెంచ్‌ల ఏర్పాటు వంటి తదితర వాటిని చేస్తున్నారు. వచ్చిన వారి వివరాలను గతంలో మస్టర్లలో వారి సంతకాలు తీసుకొని నమోదు చేసే వారు. దీంతో రాని వారి పేర్లు సైతం అందులో పొందుపర్చడం వంటివి కొన్ని చోట్ల చేయడంతో పనులు చేసిన అసలు కూలీలకు అన్యాయం జరిగేది. ఇలాంటి పక్కదారి పట్టే అక్రమాలు తనిఖీల్లో బయటపడుతుండడంతో దానికి పూర్తి స్థాయిలో అడ్డుకట్ట వేసేందుకు సర్కారు ప్రత్యేక చర్యలు తీసుకుంది.

ఎన్ఎంఎంఎస్ విధానంతో..

ఉపాధి పనుల్లో పూర్తి పారదర్శకత కోసం నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం (ఎన్ఎంఎంఎస్)ను ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ యాప్‌ను



గత ఏడాది మే 21న కేంద్రం ప్రారంభించగా, రాష్ట్రంలో ఈ సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి అమలు చేస్తోంది. ఇందు కోసం ఆయా గ్రామాల్లో పది మందికి ఒక సంఘాన్ని ఏర్పాటు చేసి వారి వివరాలను ఆన్‌లైన్‌లోని మస్టర్లలో ఇప్పటికే పొందుపర్చారు. వచ్చిన కూలీల పేర్లు చదివి హాజరైంది, గైర్హాజరైంది ఎవరన్న వివరాలు వారి ఎదుటే చెప్పడం, వారు పనులు చేస్తున్న ఫొటో తీసి అందులో నిక్షిప్తం చేయనున్నారు. ఈ విధానంతో ఏ ప్రాంతంలో పని చేస్తున్నారన్న విషయాలు సైతం జియో ట్యాగింగ్ రూపంలో తెలియనుంది. వీటి నిర్వహణ కోసం గ్రామానికి ఒక మేట్ చొప్పున జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు నియమించారు. వారికి ఇప్పటికే శిక్షణ ఇచ్చారు.

కూలీలకు మేలు

విజయలక్ష్మి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిణి, నిర్మల్

ఎన్ఎంఎంఎస్ విధానంతో కూలీలకు చాలా మేలు జరుగనుంది. పనులకు వచ్చిన వారి పూర్తి వివరాలు తెలియడంతోపాటు ఏ ప్రాంతంలో చేస్తున్నారో జియో ట్యాగింగ్ ద్వారా వెల్లడవుతుంది. పూర్తి స్థాయిలో పారదర్శకత జరుగనుంది. అక్రమాలకు పూర్తి స్థాయిలో అడ్డుకట్ట పడనుంది.




అమరావతి: మూడు రాజధానులే వైకాపా ప్రభుత్వ విధానమని మంత్రి బొత్స సత్యనారాయణ మరోసారి పునరుద్ఘాటించారు. రూ.లక్షల కోట్ల ప్రజాధనం తీసుకొచ్చి అమరావతి గోతుల్లో పోయాలా? అని ఆయన వ్యాఖ్యానించారు. రాజధాని పేరుతో ఆర్థికంగా లబ్ధిపొందినవారే తప్ప నిజమైన రైతులెవరూ ఉద్యమంలో లేరని ఆరోపించారు. రైతులు టెంటు వేసుకుని కూర్చోవడం ఉద్యమ స్ఫూర్తా? అని బొత్స ప్రశ్నించారు. ఈ మేరకు మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు రాజధానుల విధానంతోనే వచ్చే ఎన్నికలకు వెళ్తామని బొత్స స్పష్టం చేశారు. విశాఖ నుంచి పాలన ప్రారంభించాలనేది తన అభిప్రాయమన్నారు. న్యాయ చిక్కులు, సాంకేతిక సమస్యలు లేకుంటే రేపటి నుంచే విశాఖలో పాలన ప్రారంభించాలనేదే తన వ్యక్తిగత అభిప్రాయమని చెప్పారు. "ఊరంటే శ్మశానం కూడా ఉంటుంది. ఆ ఉద్దేశంతోనే అమరావతిని గతంలో శ్మశానం అన్నా. నివాసయోగ్యమైనందున అక్కడ ఇళ్ల స్థలాలు ఇస్తామంటున్నాం" అని బొత్స తెలిపారు.

విశాఖ రాజధాని సెంటిమెంట్‌ను ప్రజలు నమ్మలేదనే వాదనతో ఏకీభవించనన్నారు. ముందుస్తు ఎన్నికలపై బొత్స స్పందిస్తూ.. ఐదేళ్లు ప్రజలు పాలించాలని అవకాశమిచ్చారని.. ఆ అవకాశాన్ని ఎందుకు వదులుకుని ముందస్తుకు వెళ్తాం? అని బొత్స ప్రశ్నించారు.

**ఆ ఓటమిని నా వైఫల్యంగా భావిస్తున్నా..** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకాపా ఓటమిపైనా బొత్స స్పందించారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని చెప్పారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తప్పు ఎక్కడ జరిగిందో సమీక్షించుకుంటామన్నారు. ఉత్తరాంధ్రలో వైకాపా అభ్యర్థి ఓడిపోవడం తన వైఫల్యంగానే భావిస్తున్నానని చెప్పారు.

## 13 మంది ఎమ్మెల్యేలకు సీట్లు లేవు అని ఎమ్మెల్యేల మీటింగులో చెప్పబోతున్నారా...?



అమరావతి : ముఖ్యమంత్రి జగన్ సడెన్ గా ఎమ్మెల్యే మీటింగ్ ఏప్రిల్ మూడవ తేదీన ఏర్పాటు చేసినట్టుగా వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దీనికంటే విశేషం ఏమిటి అంటే జగన్ ఢిల్లీ టూర్లో ఉండగానే మూడున మీటింగ్ ఉంటుందని ఏర్పాట్లు చేయాలని పార్టీ పెద్దలకు ఆదేశాలు జారీ చేశారని చెబుతున్నారు. మరి జగన్ ఢిల్లీలో ఉండగా ఈ ఆలోచన ఎందుకు చేశారు ఆయనను రాజకీయంగా ప్రభావితం చేసే అంశాలు ఏమిటి. ఢిల్లీలో ఏమి జరిగింది అన్న చర్చ ఒక వైపు సాగుతోంది. ఇదిలా ఉండగా ఢిల్లీకి రెండు రోజుల టూర్ పెట్టుకుని వెళ్లి వచ్చిన జగన్ ఏప్రిల్ మూడున మధ్యాహ్నం మూడు గంటలకు ఎమ్మెల్యేలతో రివ్యూ మీటింగ్ నిర్వహించేందుకు సిద్ధపడుతున్నారు. అయితే ఈ మీటింగ్ లో ఏమి చెప్పబోతున్నారు అన్నదే కీలకమైన విషయంగా ఉంది. ఇప్పటికి చాలా సార్లు వర్క్ షాప్ పేరిట జగన్ ఎమ్మెల్యేలను మీటింగులకు పిలిచారు. ఈ సందర్భంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మీదనే చర్చించారు. ఏ విధంగా ఎమ్మెల్యేలు జనాలలోకి వెళ్తున్నారు అన్నది ముఖ్యమంత్రి ఈ వర్క్ షాప్ లో మాట్లాడి వారి పని తీరు మీద రెడీ చేసిన సర్వే నివేదికలను కూడా వెల్లడించేవారు అని చెబుతూ ఉండేవారు. ఇక ఈసారి మాత్రం సడెన్ గా రివ్యూ మీటింగ్ అనౌన్స్ చేశారు. మరి ఇది దేని మీద అన్నదే ఇపుడు అందరి మదినీ దొలుస్తున్న ప్రశ్నగా ఉంది. ఎందుకంటే ఈ మధ్యనే మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ సీట్లను వైసీపీ కోల్పోయింది. అలాగే ఎమ్మెలెయ కోటాలో ఒక ఎమ్మెల్సీ సీటుని తెలుగుదేశానికి సమర్పించుకుంది. దీంతో అసలు ఏమి జరుగుతోంది. ఎమ్మెల్యేల పనితీరు ఎలా ఉంది. గ్రౌండ్ లెవెల్ లో రియాలిటీస్ ఏమిటి అన్న దాని మీద గడచిన కొన్ని రోజులుగా పూర్తి స్థాయిలో కసరత్తు చేసినట్లుగా చెబుతున్నారు. దాంతో ఏపీలో ఎమ్మెల్యేల పనితీరు మీద కూడా చర్చ సాగుతోందని చెబుతున్నారు. ఇక గతంలో నిర్వహించిన వర్క్ షాప్ సందర్భంగా ఎమ్మెల్యేలలో ఎవరికి టికెట్ ఇస్తారో వచ్చే సమావేశాల్లో చెప్పేస్తారు అని ప్రచారం నడచింది. ఇపుడు చూస్తే ముందస్తు ఎన్నికలు అని అంటున్నారు. దాంతో ఏప్రిల్ మూడున జరిగే ఎమ్మెల్యేల రివ్యూ మీటింగులో జగన్ ఏ రకమైన సంచలన ప్రకటన చేస్తారు అన్నది కూడా చర్చనీయాంశం అవుతోంది. పార్టీ వర్గాలు గుసగుసలు అయితే ఏకంగా పదమూడు మంది ఎమ్మెల్యేలకు పనితీరు బాలేదని సీటు దక్కదని చెప్పేస్తారు అని అంటున్నారు. వారి పనితీరు ఏంటి అన్నది సర్వేల ద్వారానే వెల్లడించి ఇక మీ సేవలు చాలు అని శుభ వార్తను వినిపిస్తారు అని అంటున్నారు. అదే విధంగా వారి ప్లేస్ లోకి కొత్తగా ఇంచార్జిలను నియమిస్తారు అని చెబుతున్నారు. ఎందుకంటే ముందస్తు ఎన్నికలు అంటే ఇప్పటి నుంచే రంగం సిద్ధం చేస్తుకోవాలి. పనితీరు బాలేని వారిని అలా మోస్తూ కంటిన్యూ చేస్తూ ఎన్నికలకు వెళ్లడం అంటే రిస్క్ తో కూడిన వ్యవహారం అని అంటున్నారు. అందువల్ల ఏ సంగతి ఈ సమావేశంలో జగన్ కుండబద్దలు కొట్టబోతున్నారు అని అంటున్నారు.

నిజంగా కనుక జగన్ పదమూడు మంది ఎమ్మెల్యేలు వద్దు అని డెసిషన్ తీసుకుంటే ఏపీ రాజకీయాల్లో అది సంచలనం అవుతుంది అని అంటునారు. అలా టికెట్ నిరాకరిస్తే ప్రస్తుతం నలుగురు ఎమ్మెల్యేల మాదిరిగానే వారు కూడా రెబెల్స్ గా మారుతారా పార్టీ మీద ధిక్కార స్వరం వినిపిస్తారా అన్నది కూడా పెద్ద ఎత్తున పార్టీలో చర్చ సాగుతోంది. ఏది ఏమైనా జగన్ కీలక విషయాలను పంచుకోవడానికే ఎమ్మెల్యేలను అందరినీ పిలుస్తున్నారు అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## జగన్ అండతోనే వైసీపీ రౌడీమూకలు రెచ్చిపోతున్నాయన్న అచ్చెన్న



అమరావతి: పుట్టపర్తి ఘటనపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ రెడ్డి అండతో రాష్ట్రంలో వైసీపీ రౌడీ మూకలు పెట్రేగిపోతున్నాయని మండిపడ్డారు. పుట్టపర్తిలో టీడీపీ కార్యకర్తలపై దాడి చేసి, పల్లె రఘునాథరెడ్డి కారును ధ్వంసం చేయటం దుర్మార్గపు చర్య అని అన్నారు. ఆధ్మాత్మిక కేంద్రమైన పుట్టపర్తిని వైసీపీ ఎమ్మెల్యే అరాచకాలకు నిలయంగా మార్చారని ఆరోపించారు. వైసీపీ రౌడీ మూకలు పట్టపగలు పూటుగా మద్యం తాగి దాడులు, దౌర్జన్యాలు చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.

దాడి చేసిన వైసీపీ గూండాల్ని వదిలేసి టీడీపీ కార్యకర్తలపై లాఠీ చార్జ్ చేయటం ఏంటని నిలదీశారు. టీడీపీ కార్యకర్తలపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కాగా అటు పుట్టపర్తిలో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. పుట్టపర్తి అభివృద్ధిపై వైసీపీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సవాల్‌తో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈరోజు ఉదయం సత్తమ్మ దేవలయానికి చేరుకుంటున్న టీడీపీ, వైసీపీ వర్గీయులు రాళ్లు, చెప్పులతో పరస్పరం దాడి చేసుకున్నారు. పోలీసుల సమక్షంలోనే ఇరు వర్గాలు దాడులు ప్రతిదాడులకు దిగారు. ఈ దాడుల్లో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి వాహనాలు ధ్వంసమయ్యాయి. తోపులాటలో పల్లె రఘునాథ్ రెడ్డి సొమ్మసిల్లి పడిపోయారు. అయితే ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డిని సత్తెమ్మ దేవాలయం వద్దకు వెళ్లేందుకు పోలీసులు అనుమతించారు. దీంతో పోలీసుల తీరుపై టీడీపీ శ్రేణులు మండిపడుతున్నారు.

## టెన్త్ పరీక్షలకు సర్వం సిద్ధం.. ఆర్టీసీలో విద్యార్థులకు ఫ్రీ ప్రయాణం

విజయవాడ: ఏపీలో సోమవారం(ఏప్రిల్ 3) నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పరీక్షలు 18వ తేదీ వరకు జరుగనున్నాయి. కాగా, పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. టెన్త్ విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్టు మంత్రి స్పష్టం చేశారు. ఇక, మంత్రి బొత్స సత్యనారాయణ శనివారం మీడియాతో మాట్లాడుతూ.. టెన్త్ పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 3449 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశాము. రాష్ట్రంలో 6.69 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఉదయం 9.30 నుంచి 12.45 వరకు పరీక్ష సమయం ఉంటుందన్నారు. ఆరు సబ్జెక్ట్‌లకు పరీక్షలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులను అనుమతిస్తారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లకు అనుమతి లేదు. ప్రభుత్వ టీచర్లు మాత్రమే ఇన్విజిలేటర్లుగా ఉంటారు. పదో తరగతి విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించినట్టు వెల్లడించారు. పరీక్షా కేంద్రాల వద్ద నో మొబైల్ జోన్‌గా ప్రకటించాం. సెల్ ఫోన్, స్మార్ట్ పరికరాలు మొదలైనవి ఇన్విజలేటర్లు కూడా తీసుకురాకూడదు. పరీక్షలు జరిగే రోజున పరీక్షా కేంద్రాల పరిధిలోని ఆయా పాఠశాలలకి సెలవు ఉంటుంది.

పరీక్షల నిర్వహణకి 800 స్క్వాడ్‌లు ఏర్పాటు చేశాం. ఇక, వేసవి కాలం ఎండ నేపథ్యంలో ఈనెల 3వ తేదీ నుంచి ఏపీలో ఒంటిపూట బడులు నడుస్తాయని చెప్పారు. ప్రైవేట్ పాఠశాలలు సైతం మూడో తేదీ నుంచి ఒంటి పూటే బడులు నిర్వహించాలి అని తెలిపారు.

## సికింద్రాబాద్ - తిరుపతి 'వందేభారత్'.. ప్రారంభోత్సవం రోజున ఆగే స్టేషన్లు ఇవే!



హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల మధ్య రెండో వందేభారత్ రైలు పరుగు పెట్టనుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 8వ తేదీన సికింద్రాబాద్ నుంచి ఈ రైలును ప్రారంభించనున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సికింద్రాబాద్–తిరుపతి మధ్యన నడిచే ఈ రైలు గమ్యస్థానాన్ని చేరుకోవటానికి కేవలం 8.30 గంటల సమయం పడుతుందని చెప్పారు. హైదరాబాద్ నుంచి ఆధ్యాత్మిక నగరం తిరుపతిని సందర్శించుకోవాలనుకునే వారికి అనుకూలంగా వందే భారత్ సేవలు అందిస్తుందని తెలిపారు. నల్గొండ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు స్టేషన్లలో ఈ రైలు ఆగుతుందని చెప్పారు. ప్రారంభోత్సవం రోజున నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, గుంటూరు, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు స్టేషన్లలో వందేభారత్ రైలు ఆగతుందని... అన్ని స్టేషన్లలో స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతం పలకాలని కిషన్‌రెడ్డి కోరారు. కాగా.. ఏప్రిల్ 8న సికింద్రాబాద్‌లో రైలును ప్రారంభిస్తున్నప్పటికీ ఆ రోజు ప్రయాణికులను అనుమతించబోరు. ఆ రోజు సికింద్రాబాద్‌లో 11.30 గంటలకు ప్రారంభమై తిరుపతి 21.00 గంటలకు చేరుతుంది.




చెన్నై: లైంగిక వేధింపుల నిరసనలతో తమిళనాడు దద్దరిల్లుతోంది. ప్రతిష్ఠాత్మక సంప్రదాయ కళల సంస్థ కళాక్షేత్ర ఈ వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. ఆ సంస్థలోని అసిస్టెంట్ ప్రొఫెసర్, మరో ముగ్గురు ఆర్టిస్టులు తనపై వేధింపులకు పాల్పడ్డారంటూ ఓ పూర్వ విద్యార్థిని చేసిన ఆరోపణలు వివాదాస్పదంగా మారాయి. లైంగిక వేధింపులు, బాడీషేమింగ్, దూషణలకు పాల్పడ్డారనే ఆరోపణలపై కొద్దిరోజులుగా దాదాపు 200 మంది విద్యార్థినులు, విద్యార్థులు ఆందోళన చేపడుతున్నారు. ఈ క్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌పై కేసు నమోదైంది. శుక్రవారం 90 మంది విద్యార్థులు రాష్ట్ర మహిళా కమిషన్ చీఫ్‌కు ఫిర్యాదుచేశారు. ముఖ్యమంత్రి స్టాలిన్‌కు లేఖ రాశారు. తప్పు చేసినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. స్టాలిన్‌తోపాటు కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్ రెడ్డికి రాసిన లేఖలో.. ఏళ్లుగా ఈ వేధింపులు, వర్ణ వివక్ష ఎదుర్కొంటున్నామని, ఈ ఫిర్యాదులపై యంత్రాంగం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కళాక్షేత్ర డైరెక్టర్ రేవతి రామచంద్రన్‌ను పదవి నుంచి తొలగించాలని కోరారు. ఇదిలా ఉంటే.. ఇవన్నీ నిరాధారమైన ఆరోపణలు అంటూ జాతీయ మహిళా కమిషన్ తోసిపుచ్చడం గమనార్హం. కురుక్షేత్ర ఫౌండేషన్‌ను 1936లో రుక్మిణీ దేవీ అరుందాలే స్థాపించారు. ఈ సంస్థకు దేశవ్యాప్తంగా ప్రాముఖ్యత ఉంది. ఇక్కడ భరతనాట్యం వంటి సంప్రదాయ కళలకు సంబంధించిన కోర్సులు అందిస్తారు. ఉన్నత ప్రమాణాలు, క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిని ఈ సంస్థ.. ఎంతోమంది ప్రముఖ కళాకారులను తయారుచేసింది.




పుట్టపర్తి : శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి హనుమాన్ జంక్షన్ వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. పుట్టపర్తి అభివృద్ధిపై తెదేపా నేత పల్లె రఘునాథరెడ్డి, వైకాపా ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి సవాళ్లు, ప్రతిసవాళ్లతో ఆ ప్రాంతంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఇటీవల నారా లోకేశ్ పాదయాత్ర పుట్టపర్తిలో జరిగింది. ఈ సమయంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిని, లోకేశ్‌ను విమర్శిస్తూ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు. దీనిపై తెదేపా వర్గాలు తీవ్రంగా స్పందించాయి. పుట్టపర్తి అభివృద్ధి ఏ మేరకు చేశారో చర్చకు రావాలని పల్లె రఘునాథరెడ్డి.. వైకాపా ఎమ్మెల్యేకు సవాలు విసిరారు. స్థానిక సత్తెమ్మ ఆలయం వద్ద చర్చకు రావాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు వేదిక ఏర్పాటు కోసం పల్లె రఘునాథరెడ్డి పుట్టపర్తి తెదేపా కార్యాలయానికి వచ్చారు. దీంతో పోలీసులు ఆయన్ని తెదేపా కార్యాలయంలోనే నిర్బంధించారు. మరోవైపు ఎమ్మెల్యేను ఆయన నివాసంలో గృహనిర్బంధం చేశారు. అయితే తెదేపా కార్యాలయం గోడ దూకి పల్లె రఘునాథరెడ్డి హనుమాన్ జంక్షన్‌కు వెళ్లారు. అప్పటికే అక్కడికి పెద్దసంఖ్యలో వైకాపా కార్యకర్తలు చేరుకున్నారు. దీంతో ఇరు పార్టీ కార్యకర్తల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. తెదేపా, వైకాపా కార్యకర్తలు పరస్పరం చెప్పులు విసురుకున్నారు. పల్లె రఘునాథరెడ్డి కారును వైకాపా కార్యకర్తలు ధ్వంసం చేశారు. అక్కడికి చేరుకున్న పోలీసులు ఆందోళనకారులపై లాఠీఛార్జి చేసి చెదరగొట్టారు. పల్లె రఘునాథరెడ్డిని అరెస్టు చేశారు.




బెంగళూరు : హాసన్ శాసనసభ నియోజకవర్గం నుంచి తన సతీమణి భవానిని ( రంగంలోకి దించే విషయంలో మాజీ మంత్రి హెచ్‌డీ రేవణ్ణ గట్టిపట్టుతో ఉన్నట్టు జేడీఎస్ వర్గాల ద్వారా తెలిసింది. తొలి జాబితాలో హాసన్ నియోజకవర్గం అభ్యర్థి పేరును ప్రకటించలేదు. ఇక్కడి నుంచి పోటీ చేయాలని భవాని భావిస్తుండగా ఇందుకు మాజీ సీఎం కుమారస్వామి ఏమాత్రం సుముఖంగా లేరని తెలుస్తోంది. ఇప్పటికే జేడీఎస్‌పై కుటుంబ పార్టీగా ముద్ర పడిందని, భవాని రంగంలోకి దిగితే జాతీయ పార్టీలకు అదొక అస్త్రంగా మారుతుందని కుమారస్వామి ఆందోళన చెందుతున్నట్టు తెలుస్తోంది.

అయితే మాజీ ప్రధాని దేవెగౌడ మాత్రం తన కోడలు భవాని అభ్యర్థిత్వం వైపు మొగ్గు చూపుతున్నారు. కుమారస్వామి మాత్రం మాజీ ఎమ్మెల్యే ఎస్ ప్రకాశ్ కుమారుడు హెచ్‌పీ స్వరూపవైపు మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది. సహజంగానే ఈ పరిణామం మాజీ ప్రధాని దేవెగౌడ కుమారులైన కుమారస్వామి, రేవణ్ణ మధ్య అగాథాన్ని సృష్టించిందని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

ప్రస్తుతం బీజేపీ సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రీతంగౌడను ఓడించాలంటే భవానిని రంగంలోకి దించితే మంచిదని కొందరు జ్యోతిష్యులు కూడా దేవెగౌడకు సూచించినట్టు పార్టీ వర్గాలు అంటున్నాయి. మొత్తానికి ఈ వ్యవహారం ఎటువంటి పరిణామాలకు దారి తీస్తుందోనని జేడీఎస్ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి.

## 'జగన్ మాదిరిగానే వైసీపీ కౌన్సిలర్లు కూడా...'



అమరావతి: గుంటూరు జిల్లా తెనాలి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో టీడీపీ కౌన్సిలర్‌పై వైసీపీ కౌన్సిలర్లు దాడి చేసిన ఘటనపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. "సీఎం జగన్ రెడ్డి మాదిరిగానే వైసీపీ కౌన్సిలర్లు కూడా ఫ్రస్టేషన్‌లో ఉన్నారు. దీనికి నిదర్శనమే గుంటూరు జిల్లా తెనాలి మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశంలో వైశ్యుడైన టీడీపీ కౌన్సిలర్ యుగంధర్ పై దాడి. ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే.

ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాడని వైశ్యుడైన సుబ్బారావు గుప్తా బండిలో గంజాయి పెట్టి అరెస్ట్ చేయించిన జగన్ రెడ్డి సర్కారు, ఇప్పుడు మరో వైశ్యుడు యుగంధర్ పై తన రౌడీమూకలతో దాడి చేయించింది. మీ ఫ్యాక్షన్ మెంటాలిటీకి ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గరపడింది" అంటూ లోకేష్ ట్వీట్ చేశారు.

**అసలేం జరిగిందంటే..** నిన్న జరిగిన తెనాలి కౌన్సిల్ సమావేశం ఉద్రిక్తంగా మారింది. టీడీపీ కౌన్సిలర్ యుగంధర్‌పై వైసీపీ కౌన్సిలర్లు దాడి చేశారు. నవరత్నాలు పథకం పనుల్లో సింగిల్ టెండర్ ఆమోదం అంశంపై టీడీపీ సభ్యుడు అభ్యంతరం తెలపగా... వైసీపీ కౌన్సిలర్లు మాట్లాడకుండా కూర్చోవాలని ఎదురుదాడికి దిగారు. తనకు అవకాశం ఇవ్వలేదని చెప్పినందుకు వైసీపీకి చెందిన 33వ వార్డు కౌన్సిలర్ దాడి చేశాడు. కౌన్సిల్ మొత్తం పరిగెత్తించి మరీ దాడికి పాల్పడ్డారు. మిగిలిన కౌన్సిలర్లు అడ్డుకునేందుకు ప్రయత్నించినా ఆగకుండా వెంటపడి పదేపదే దాడి చేశాడు. గతంలో కూడా ఏదైనా ప్రజా సమస్యలపై టీడీపీ కౌన్సిలర్లు ప్రస్తావించిన ప్రతీసారి తెనాలి కౌన్సిల్ సమావేశంలో దాడులు జరిగిన పరిస్థితిలు ఉన్నాయి.

గత దాడులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్లే మరోసారి టీడీపీ కౌన్సిలర్ యుగంధర్‌పై వైసీపీ కౌన్సిలర్లు మూకుమ్మడిగా దాడికి పాల్పడ్డారు. వైసీపీ కౌన్సిలర్ల దాడిని నిరసిస్తూ టీడీపీ కౌన్సిలర్లు పోడియం ముందు బైఠాయించి నిరసనకు దిగారు.

## కాంగ్రెస్ ర్యాలీ వాయిదా..ఒకేరోజు మోదీ, రాహుల్ మీటింగ్స్

కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. రాజకీయ పార్టీల ప్రచార జోరు మరింత వేడెక్కింది. ఈ క్రమంలోనే ఇప్పుడు ఒకే రోజు.. అటు ప్రధానమంత్రి నరేంద్రమోదీ.. ఇటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాష్ట్రంలో పర్యటించనున్నారు.

ఏప్రిల్ 9న వీరిద్దరూ కర్ణాటకలో వేర్వేరుగా సమావేశాలు నిర్వహించనున్నారు. 2019లో కోలార్ ఎన్నికల ప్రచారంలో మోదీ ఇంటిపేరుతో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఈ కేసులో ఇటీవల గుజరాత్ కోర్టు ఆయనకు రెండేళ్ల జైలుశిక్ష విధించడం, ఆ తర్వాత ఆయనపై అనర్హత వేటు పడటం చకచకా జరిగిపోయాయి. ఈ పరిణామాల సమయంలోనే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ రావడంతో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ముమ్మరం చేసింది. ఈ నేపథ్యంలోనే ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ రాష్ట్రంలో త్వరలో ప్రచారం చేపట్టనున్నారు. అయితే గతంలో ఎక్కడ అయితే వివాదాస్పద వ్యాఖ్యలు చేశారో.. అదే కోలార్ నుంచి ఈసారి ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నట్లు ఇటీవల పార్టీ వెల్లడించింది. 'సత్యమేవ జయతే' పేరుతో కోలార్‌లో ఈ ర్యాలీని ఏప్రిల్ 5న జరపాలని నిర్ణయించింది.

అయితే ఈ కార్యక్రమాన్ని ఇప్పుడు వాయిదా వేశారు. ఏప్రిల్ 9న నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేత ఒకరు వెల్లడించారు. కాగా.. ఏప్రిల్ 9న మైసూరు లో మోదీ పర్యటించనున్నారు. 'ప్రాజెక్ట్ టైగర్' స్వర్ణోత్సవాలకు ప్రధాని మోదీ హాజరు కానున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ అదే రోజు సత్యమేవ జయతే ర్యాలీ చేపట్టడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అయితే, కాంగ్రెస్ ఉద్దేశపూర్వకంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# రెచ్చిపోతున్న శ్రియాశరణ్

అందాల తార శ్రియా శరణ్ గురించి తెలుగు సినీ ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. దాదాపు 20 ఏళ్లుగా టాలీవుడ్ లో తనదైన అందం అభినయంతో దూసుకెళ్తున్న ఈ ముద్దుగుమ్మ.. లేటు వయసులోనే ఘాటు అందాలతో రెచ్చిపోతోంది. పెళ్లై ఓ బిడ్డకు తల్లి అయిన తర్వాత కూడా అందాలను ఆరబోస్తూ.. ఆడపాదడపా సినిమాల్లో కనిపిస్తోంది. సినిమాల్లో ఛాన్సుల కోసం సోషల్ మీడియా వేదికగా తన అందాలను ఆరబోస్తుంది. గత రెండు దశాబ్దాలుగా తెలుగు సినీ ఇండస్ట్రీలో తన టాలెంట్ ప్రూవ్ చేసుకున్న ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో గ్లామర్ షో చేస్తూ రెచ్చిపోతోంది. ఎప్పటికప్పుడు తన సినిమాలతో పాటు పర్సనల్ లైఫ్ కు సంబంధించిన అప్ డేట్లను అభిమానులతో పంచుకుంటూ ఉ



ంటుంది. ఒక్క ఇన్ స్టా గ్రామ్ లోనే 3.9 మిలియనల్ ఫాలోవర్లను కల్గిన ఈ బ్యూటీ తాజాగా పలు ఫొటోలను షేర్ చేసింది. అందులో స్టార్ డస్ట్ నుంచి అవార్డు అందుకున్న ఈమె అందుకు సంబంధించిన ఫొటోలను ఇన్ స్టాలో పెట్టింది. అందులో క్లీవేజ్ షో చేస్తూ రెచ్చిపోతోంది. కాలు పైకిత్తి మరీ కత్తిలా ఫొటోలకు ఫోజులు ఇచ్చింది. బ్లాక్ లాంగ్ గౌన్ లో వయ్యారంగా నిల్చొని కుర్రకారుకు పిచ్చెక్కిస్తోంది. ఎద అందాలతో పాటు నడుము ఒంపుసొంపులన్నీ చూపిస్తూ యువతకు ఫీవర్ తెప్పిస్తోంది. తొడ నుంచి పాదం వరకు చూపిస్తూ హాట్ స్టైల్ ఇస్తోంది. అయితే నెట్టింట ఈ ఫొటోలను చూసిన అభిమానులు.. తమదైన స్టైల్ లో కామెంట్లు చేస్తున్నారు. తెలుగు తెరతో పాటు సౌత్ ఇండియా తెరలన్నింటినీ ఓ ఊపు ఊపేసిన నువ్వు.. సోషల్ మీడియాను షేక్ చేస్తున్నావంటూ చెబుతున్నారు. టూ హాట్ గా ఉన్నావని కొందరు నిన్ను చూస్తే తట్టుకోలేక పోతున్నామని మరికొందరు అంటున్నారు. కంగ్రాట్స్ అని కొందరు.. ఇదే హాట్ నెస్ ని కంటిన్యూ చెయ్ అని మరికొందరు చెప్పుకొస్తున్నారు. అయితే శ్రియ చివరగా ఆర్ఆర్ఆర్ సినిమాలో సీతగా కనిపించి మెప్పించింది. సెకండ్ ఇన్నింగ్స్ ను గమనం సినిమాతో మొదలు పెట్టిన ఈ ముద్దుగుమ్మ సినిమా అవకాశాల కోసం ఎదురు చూస్తోంది.

## ఏంటి రాధికా... ఇలా అయితే ఆగేదెలా

యంగ్ హీరోయిన్ నేహాశెట్టి తాజాగా స్టన్నింగ్ లుక్ లో దర్శనమిచ్చి కనుల విందు చేసింది. ఆ ఫోటోలు మీకోసం... అవుట్ అండ్ అవుట్ కామెడీ ఫిల్మ్ డీజే టిల్లుతో సూపర్ క్రేజ్ ను దక్కించుకుంది యంగ్ అండ్ గ్లామరస్ హీరోయిన్ నేహా శెట్టి. సినిమా సూపర్ హిట్ ను అందుకోవడంతో యూత్ లో ఫుల్ ఫాలోయింగ్ పెరిగింది. అయితే మరింత క్రేజ్ దక్కించుకునేందుకు సోషల్ మీడియాలోనూ ఈ ముద్దుగుమ్మ రచ్చ చేస్తోంది. అందాల విందులతో అదరగొడుతోంది. గ్లామర్ షోతో రచ్చరంభోలా చేస్తోంది. బ్యాక్ టు బ్యాక్ ఫోటోషూట్ లతో మైమరిపిస్తోంది. తన హాట్ స్ట్రక్చర్ కు అదిరిపోయే అవుట్ ఫిట్లను ధరించి పిచ్చెక్కిస్తోంది. అలా ఎపటికప్పుడు అందాలను ఆరబోస్తూ అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. ఈ క్రమంలో తాజాగా మరో అదిరిపోయే బ్లాక్ అండ్ వైట్ ఫోటోషూట్ ను పోస్టెచేసింది. ఇందులో బ్లాక్ కలర్ స్లీవ్ లెస్ లో కనిపించి మతి పోగొట్టింది. ఎద అందాలను చూపిస్తూ కవ్వించింది. ఇక తన చూపుల



బాణాలతో బాడీ లో హీట్ పెంచేస్తోంద. మొత్తంగా తన పరువాలను చూపిస్తూ మరోసారి కుర్రాలను కట్టిపడేసింది. నెటిజన్స్ అయితే సెక్సీ గా ఉన్నావ్ తట్టుకోలేకపోతునాం ఆగలేకపోతున్నం కత్తిలాగా ఉన్నావ్ చలికాలంలో వేడి పుట్టిస్తున్నావు అంటూ బోల్డ్ నేహా గ్లామర్ ఫీస్ట్ కు కామెంట్లతో సోషల్ మీడియాను హోరెత్తిస్తున్నారు. ఇక నేహా కెరీర్ విషయానికొస్తే.. కన్నడకు చెందిన ఈ భామ స్టార్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో ఆయన కొడుకు ఆకాష్ పూరితో మెహబూబాతో టాలీవుడ్ కు ఎంట్రీ ఇచ్చింది. తొలి సినిమాతోనే మంచి గుర్తింపు దక్కించుకుంది. దాంతో బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లను అందుకుంటూ వస్తోంది. చివరిగా డీజే టిల్లుతో రాధికగా అలరించిన నేహా శెట్టి మరో సినిమాతో అలరించేందుకు సిద్ధం అవుతోంది. యంగ్ హీరో కార్తీకేయ సరసన బెదురులంక 2012లో నటిస్తోంది. రీసెంట్ గా చిత్రం నుంచి గ్లింప్స్ కూడా రిలీజ్ అయ్యింది. త్వరలో ప్రేక్షకుల ముందుకూ రానుంది. నెక్ట్స్ ఏ ప్రాజెక్ట్ తో వస్తుందో చూడాలి మరి.




# బ్లాక్ డ్రెస్ లో హీట్ పెంచుతున్న ఐశ్వర్య మీనన్





నార్త్ భామలకి ఏ మాత్రం తీసిపోని విధంగా సౌత్ ఇండియన్ భామలు ఈ మధ్యకాలంలో అందాల జాతర చేస్తున్నారు. తమ ఒంపుసొంపులని చూపించడంలో పోటీ పడుతున్నారు. ఈ దారిలో ముందుగా మలయాళీ భామలు ఉన్నారని చెప్పాలి. మాళవిక మోహనన్ ఏ రేంజ్ లో అందాల ప్రదర్శన చేస్తుందో అందరికి తెలిసిందే. ఇక ఆమెలానే చాలా మంది మలయాళీ ముద్దుగుమ్మలు అందాల ప్రదర్శనలో హద్దులు పెట్టుకోకుండా కుర్రాళ్ళకి తమ అందంతో వినోదాన్ని అందిస్తూ ఉంటారు. వారిలో ముందు వరుసలో ఉండే మరో భామ ఐశ్వర్య మీనన్. ఈ అమ్మడు తెలుగు ప్రేక్షకులకి లవ్ ఫెయిల్యూర్ అనే సినిమా ద్వారా పరిచయం అయ్యింది. తమిళ్ కన్నడ భాషలలో ఇప్పటి వరకు ఈ అమ్మడు ఎక్కువ సినిమాలు చేసింది. అయితే ఎప్పుడో కెరియర్ స్టార్ట్ చేసినా కూడా అనుకున్న స్థాయిలో సక్సెస్ లేదని చెప్పాలి. అయితే ఇప్పుడిప్పుడే సోషల్ మీడియాలో హాట్ హాట్ ఫోటోషూట్ లతో ఫాలోయింగ్ పెంచుకుంటూ అందరి దృష్టిని ఈ అమ్మడు ఆకర్షిస్తుంది. ఈ నేపధ్యంలో దర్శకులు ఈ మధ్యకాలంలో కాస్త ఫేమ్ వచ్చే సినిమాలలో అవకాశాలు ఇస్తున్నారు. కన్నడ నాట ఎక్కువ సినిమాలు చేసిన ఐశ్వర్య మీనన్ ప్రస్తుతం మలయాళంలో ఫాహద్ ఫాజిల్ మాన్ సూన్ మంగూస్ అనే సినిమాలో నటిస్తుంది. ఈ సినిమాతో మలయాళంలో హిట్ కొడతానని ఆశతో ఉంది. మరో వైపు టాలీవుడ్ లోకి కూడా ఐశ్వర్య మీనన్ అడుగుపెడుతుంది. నిఖిల్ సిద్దార్ద్ హీరోగా తెరకెక్కుతున్న స్పై థ్రిల్లర్ మూవీ స్పై లో ఆమె హీరోయిన్ గా నటిస్తుంది. ఈ మూవీ పాన్ ఇండియా రేంజ్ లో తెరకెక్కుతూ ఉండటం విశేషం. దీంతో స్పై మూవీ తన ఫేట్ మార్చుతుందని ఆశతో ఐశ్వర్య మీనన్ ఉంది. ఇదిలా ఉంటే ఈ అమ్మడు సినిమాలు తక్కువ చేసిన రెగ్యులర్ గా హాట్ ఫోటోలతో సోషల్ మీడియాలో సందడి చేస్తుంది. తాజాగా ఈ అమ్మడు బ్లాక్ డ్రెస్ స్కర్ట్ వేసుకొని తన హాట్ సోయగాలతో మతిపోగొడుతుంది. ఆ కాస్ట్యూమ్స్ లో ఐశ్వర్య మీనన్ అందానికి ఎవరైనా ఫ్యాన్స్ కావాల్సిందే. ఆ రేంజ్ లో రెచ్చగొట్టే ఫోజులతో స్టైలిష్ గా నిలబడి కళ్ళతోనే మాయ చేస్తుంది.

# వర్షా.. దేవ కన్యవా నువ్వు



ఒకప్పుడు తెలుగు సినిమా హీరోయిన్లు తెలుగు సినిమాల్లో ఎక్కువగా కనిపిస్తూ వచ్చారు. కానీ తర్వాత తెలుగు సినిమాల్లో ఉన్న కాంపిటీషన్ దృష్ట్యా తెలుగు అమ్మాయిలు పెద్దగా నటన వైపు ఆసక్తి కనబరచడం లేదు. తెలుగు వాళ్లు సినీ రంగంలో ప్రవేశిస్తున్న సరే..... వాళ్లకి అవకాశాలు దక్కకపోవడంతో కన్నడ తమిళ పరిశ్రమల్లో అవకాశాలు వెతుక్కుంటూ.. వెళ్తున్నారు. అలా హీరోయిన్గా మారాలని తెలుగు సినీ పరిశ్రమలో ఎంట్రీ ఇచ్చింది వర్ష. అదిరిపోయే అందం తన దగ్గర ఉన్నా సరే... అవకాశాలు దొరకపోవడంతో సినిమాల్లో చిన్నా చితకా పాత్రలు వచ్చినా కాదనకుండా చేస్తూ వెళ్ళింది. అయితే బుల్లితెర మీద కింగ్ అనిపించుకున్న జబర్దస్త్ షోలో ఆమెకి అవకాశం రావడంతో ఆమెకు ఒక్కసారిగా తెలుగు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు ఏర్పడింది. వర్షా అని పిలిపించుకుంటున్న ఆమె కాస్త జబర్దస్త్ వర్షాగా మారిపోయింది. దానికి తగ్గట్టుగానే పాల మీగడ అందాలతో ఉండే వర్షకి నల్లగా ఉండే ఇమ్మానియేల్ అనే జబర్దస్త్ కమెడియన్ని ఒక లవ్ ట్రాక్ పెట్టడంతో అది ప్రేక్షకులకి మరింత కనెక్ట్ అయింది. దీంతో జబర్దస్త్ వర్షాకి క్రేజ్ మరింత పెరుగుతూ వచ్చింది. అయితే ఆ నెక్స్ట్ లెవెల్కి వెళ్లాలని ప్రయత్నిస్తున్న వర్ష... సోషల్ మీడియాలో తన హాట్ షోతో రెచ్చిపోతుంది. ఎప్పటికప్పుడు తన హాట్ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసేందుకు ఆసక్తి చూపిస్తూ వస్తున్న ఈ ముద్దుగుమ్మ... తాజాగా షేర్ చేసిన ఫోటోషూట్ మాత్రం కుర్రకారు గుండెల్లో మంటలు పుట్టిస్తున్నాయి. వైట్ డ్రెస్లో మోకాళ్ళ పైవరకు మాత్రమే డిజైన్ చేయబడిన సదరు డ్రస్సులో ఆమె తొడల అందాలతో రెచ్చిపోయింది.

ఒక పక్క ఎద అందాలతో కనిపించీ కనిపించకుండా కవ్విస్తూనే... మరోపక్క ఆమె తనదైన స్టైల్లో ఫోటోలకు ఫోజులిస్తూ రెచ్చిపోయింది. దీంతో ఆమె అభిమానులందరూ కత్తిలా ఉన్నావ్ వర్షా... అంటూ కామెంట్ బాక్సో వర్షం కురిపిస్తున్నారు. వర్ష ఆ కామెంట్లను చూసి ఎంజాయ్ చేస్తుంది. మరికొందరైతే తెల్ల బట్టల్లో ఉన్న దేవకన్యవా నువ్వు... అంటూ ఆమె మీద కవిత్వాలు కురిపించే ప్రయత్నం కూడా చేస్తున్నారు. వాటిపై మీరు కూడా ఒక లుక్కేయండి మరి!

# చంద్రముఖి 2 గురించి స్పెషల్ అప్ డేట్ ఇచ్చిన కంగనా

బాలీవుడ్ నటి కంగనా రనౌత్ తమిళ నాట మరో క్రేజీ సినిమాలో నటిస్తోంది. ఇటీవలే తలైవి సినిమాలో నటించి మెప్పించిన ఈమె.. తాజాగా పి. వాసు తెరకెక్కిస్తున్న చంద్రముఖి 2 లో టైటిల్ రోల్ లో నటిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. డిసెంబర్ నెల మొదటి వారంలో ప్రారంభం అయిన షూటింగ్ లో ఇప్పటికే కంగనా కూడా పాల్గొంటుంది. అయితే ఈ సినిమాలో రాఘవ లారెన్స్ కథానాయకుడిగా నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే ఎమర్జెన్సీ షూటింగ్ ను పూర్తి చేసిన కంగనా రనౌత్ ఒక్క రోజు కూడా గ్యాప్ తీసుకోకుండా చంద్రముఖి 2 రిహార్సల్స్ మొదలు పెట్టింది. తలైవి తర్వాత తమిళంలో కంగనా రనౌత్ నటిస్తున్న సినిమా ఇది. ఈ క్రమంలోనే కంగనా తన



సామాజిక మాధ్యమాల అకౌంట్ ద్వారా సినిమాకు సంబంధించిన స్పెషల్ అప్ డేట్ ఇచ్చింది. ప్రస్తుతం కాలా మాస్టర్ జీతో పాటు సినిమా క్లైమాక్స్ పాట కోసం రిహార్సల్ చేస్తున్నట్లు ఆమె తెలిపింది. ఈ పాటను గోల్డెన్ గ్లోబ్ అవార్డు గ్రహీత కీరవాణి స్వరపరిచారని వివరించింది క్వీన్ కంగనా. అందులో తాను నటించడం చాలా గర్వంగా ఉందని చెప్పుకొచ్చింది. చంద్రముఖిలోని వారాయ్ పాట ఎంత పెద్ద హిట్ అయ్యిందో అందరికీ తెలిసిందే. కంగనా నుంచి మళ్లీ అదే మ్యాజిక్ ని ప్రేక్షకులు ఆశిస్తున్నారు. రాజు గారి ఆస్థానంలో ప్రముఖ నర్తకి పాత్రలో కంగనా అలరించనుంది. తెలుగు రాష్ట్రాల్లోనూ చంద్రముఖి సినిమా ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అందులో రజినీ కాంత్ నయనతార తమ పర్ఫార్మెన్స్ తో మాయ చేయగా.. చంద్రముఖి పాత్రలో జ్యోతిక ఇరగదీసిందనే చెప్పాలి. అయితే చంద్రముఖి 2 కూడా జ్యోతిక తోనే తీస్తారని అంతా అనుకున్నారు. కానీ కంగనకు ఉన్న పాన్ ఇండియా స్టార్ గుర్తింపు సినిమాకు ప్లస్ అవుతుందని కంగనను తీసుకున్నట్లు సమాచారం. చంద్రముఖి 2 సినిమాపై ప్రస్తుతం భారీ అంచనాలు నెలకొన్నాయి. పి వాసు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ భారీ స్థాయిలో విజువల్ ఎఫెక్ట్స్ తో నిర్మిస్తోంది. అయితే ప్రస్తుతం బాలీవుడ్ లో కంగనా రనౌత్ ఎమర్జెన్సీ సినిమా చేస్తోంది. ఇందులో హీరోయిన్ గా నటిస్తూనే స్వీయ దర్శక నిర్మాణంలో ఈ సినిమాను రూపొందిస్తోంది. ఎమర్జెన్సీ సినిమాలో కంగనా రనౌత్ ఇందిరా గాంధీ పాత్రలో నటించనుంది. ఇండియాలో 1975 సమయంలో ఎమర్జెన్సీ విధించడానికి కారణాల్ని ఈ సినిమాలో చూపించబోతున్నట్లు సమాచారం.

## అనసూయ బోల్డ్ లుక్.. మైండ్ బ్లోయింగ్

యాంకర్ అనసూయ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ఆమె పేరు వింటే మొదటగా గుర్తొచ్చేది జబర్ధస్త్ షో. ఆ కార్యక్రమం నుంచి పాపులర్ అయిన అనసూయ ఆ తర్వాత సుకుమార్ తీసిన రంగస్థలంలో రంగమ్మత్తగా మెరిసింది. ఆ పాత్రతో తన యాక్టింగ్ తో మెస్మరైజ్ చేసిన అనసూయ.. ఆ తర్వాత పుష్పలోనూ దాక్షాయణిగా గుర్తుండే పోయే పాత్ర చేసింది. పలు లేడీ ఓరియెంటెడ్ సినిమాలు కూడా చేస్తూ జబర్దస్త్ గా దూసుకుపోతోంది. ఇదిలా ఉంటే ఎప్పుడూ వివాదాస్పద వ్యాఖ్యలతో ముందుండే అనసూయ... సోషల్ మీడియాలో తన అందాల ఆరబోతలోనూ ముందుంటుంది. ఎప్పుడూ నెటిజన్స్ ను తన వైపు తిప్పుకునేందుకు అందాల ఆరబోతలు చేస్తూ ఉండే అనసూయ.. తాజాగా తన లేటెస్ట్ పిక్స్ ను సోషల్ మీడియాలో వదిలింది. ఇంకేం ఉంది.. ఆ చిత్రాలు కుర్రకారు గుండెల్ని పిండేస్తున్నాయనే చెప్పాలి. ఎన్నడూ చూడని లుక్స్ లో అనసూయ చూపులు ఉ



ండటంతో.. నెటిజన్స్ ఆమెపై హార్ట్ ల వర్షాన్ని కురిపిస్తున్నారు. కొందరైతే అను అవి కళ్లా.. అను బంబులా సూపర్ గా ఉన్నావ్ అంటూ.. నిన్నూ చూస్తు బతికేయొచ్చు క్లాసిక్ లుక్ హాలీవుడ్ హీరోయిన్ అంటూ పలువుర నెటిజన్స్ కామెంట్స్ చేశారు. ఇక ఆ మధ్య అనసూయను కొంతమంది అంటీ అంటూ చేసిన వివాదం తెలిసిందే. తనని ఆంటీ అనొద్దు అని ఎన్నో సార్లు చెప్పింది. అయినప్పటికీ చాలా మంది ఆమెను ఆంటీ అంటూ ట్రోల్ చేయడం మొదలు పెట్టారు. ఇక సోషల్ మీడియాలో తనపై ట్రోల్ చేసే వారికి కూడా అనసూయ ఎన్నోసార్లు గట్టిగా కౌంటర్లు ఇచ్చింది. ఎన్టీఆర్ నాగ చిత్రంలో ఓ చిన్న పాత్రతో పరిచయమైన ఈ భామ... ఆ తర్వా త కొన్నేళ్లకు న్యూస్ ప్రజెంటర్ గా మారి.. ఆ తర్వాత జబర్దస్త్ యాంకర్ గా అందరికీ కనెక్ట్ అయిపోయింది. ఆ తర్వాత రంగస్థలం పుష్ప2 చిత్రాలు బాగా గుర్తింపు తెచ్చాయి. ఆ తర్వాత లేడీ ఓరియెంటెడ్ చి త్రాల్లోనూ నటించింది. ఇక ప్రస్తుతం అనసూయ చేతిలో పుష్ప 2 రంగమార్తాండ హరిహర వీరమల్లు ఫ్లాష్ బ్యాక్ సింబా సినిమాలు ఉన్నాయి.

# నా రాజకీయ జీవితమంతా పోరాటాలే: సీఎం కేసీఆర్



హైదరాబాద్: ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో ఎన్నో ఆటు పోట్లు చూశానని భారాస అధినేత, సీఎం కేసీఆర్ అన్నారు. తన రాజకీయ జీవితమంతా పోరాటాలే అని తెలిపారు. చిత్తశుద్ధితో పనిచేస్తే ఎలాంటి సమస్యకైనా పరిష్కారం లభిస్తుందని చెప్పారు. ఈ మేరకు తెలంగాణ భవన్‌లో మహారాష్ట్ర రైతు సంఘాల నేతలతో శనివారం కేసీఆర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ సమక్షంలో మహారాష్ట్ర రైతు నేత శరద్‌జోషి, ప్రణీత్, తదితరులు భారాసలో చేరారు.

వారికి కేసీఆర్ భారాస కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కేసీఆర్ మాట్లాడారు. రైతుల పోరాటం వల్లే కేంద్ర ప్రభుత్వం 3 సాగు చట్టాలను రద్దు చేసిందని గుర్తుచేశారు. సాగు చట్టాలపై రైతులు చేసిన పోరాటం న్యాయమైందని.. తలచుకుంటే ఏదైనా సాధ్యమవుతుందని అన్నారు. సీఎంగా ఉండి కూడా తాను రైతుల కోసం దిల్లీలో పోరాటం చేశానన్నారు.

**దేశమంతటా తెలంగాణ తరహా పరిస్థితి..** యాసంగి సాగులో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని కేసీఆర్ తెలిపారు. రాష్ట్రంలో యాసంగిలో 50 లక్షలకు పైగా ఎకరాల్లో వరి సాగు అవుతోందన్నారు. తెలంగాణ వచ్చాక రైతుల ఆత్మహత్యలు పూర్తిగా తగ్గిపోయాయన్నారు. దేశమంతటా తెలంగాణ తరహా పరిస్థితి రావాలని చెప్పారు. సమృద్ధిగా వనరులు ఉన్నప్పటికీ దేశం అభివృద్ధి సాధించలేదని ఆందోళన వ్యక్తం చేశారు.

# బీఆర్ఎస్‌లో చేరిన మహారాష్ట్ర రైతు సంఘాల నేతలు..



## సాదరంగా ఆహ్వానించిన సీఎం కేసీఆర్

హైదరాబాద్ : ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో మహారాష్ట్ర షెట్కారీ సంఘటన్ రైతు నేత శరద్ జోషి ప్రణీత్ తో పాటు పలువురు రైతు నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందరభంగా వారందరికీ సీఎం కేసీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కిసాన్ సమితి జాతీయ అధ్యక్షుడు గుర్నామ్ సింగ్ చదునీ, మహారాష్ట్ర కిసాన్ సమితి అధ్యక్షుడు మాణిక్ కదం, మంత్రులు సత్యవతి రాథోడ్, హరీశ్‌రావు, ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డితో పాటు పలవురు నేతలు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్రకు చెందిన మహారాష్ట్ర షెట్కారీ సంఘటన్ ప్రతినిధులు, పలువురు నేతలు, ఆయన మద్దతుదారులు హైదరాబాద్‌కు చేరుకున్నారు. భారీ కాన్వాయ్‌తో శరద్ జోషి ప్రణీత్ తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే మీడియా అకాడమీ ధ్యేయం : చైర్మన్ అల్లం నారాయణ



భూపాలపల్లి : జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా మీడియా అకాడమీపనిచేస్తుందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మంజూర్ నగర్ సింగరేణి ఇల్లందు క్లబ్ హౌస్ లో జిల్లాలోని జర్నలిస్టులకు తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల ప్రత్యేక శిక్షణ తరగతులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు వృత్తి నైపుణ్యాలను పెంపొందించడానికి ప్రత్యేక శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. తెలంగాణ మీడియా ఆధ్వర్యంలో రాష్ట్రమంతా శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని ఆయన వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 20వేల మంది జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇప్పించామని పేర్కొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం రూ. 42 కోట్ల నిధిని ఏర్పాటు చేసిందని వివరించారు. కరోనా సమయంలో జర్నలిస్టులకు రూ. 7 కోట్లు అందజేశామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీ హర్షిని, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం కల్పించిన హక్కులతోనే సాకారమైన తెలంగాణ: మంత్రి గంగుల



కరీంనగర్: రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్, మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకుందామని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.

రాజ్యాంగం కల్పించిన హక్కులతోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని చెప్పారు. ఈ నెల 5న జగ్జీవన్ రామ్, 14న అంబేద్కర్ జయంతి నేపథ్యంలో ఉత్సవాల నిర్వహణపై కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌లో అధికారులు, వివిధ సంఘాల నాయకులతో మంత్రి గంగుల కమలాకర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇద్దరు నేతల జయంతి ఉత్సవాలను పండుగలా జరిగేలా ప్రతిఒక్కరు సహకరించాలని కోరారు. బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ దళితుల అభ్యున్నతి కోసమే కాకుండా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం పని చేసిన మహనీయులని కొనియాడారు. భావితరాలకు ఈ మహనీయుల జీవిత చరిత్ర తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. వారు చూపినదారి మనందరికీ అనుసరణీయమని తెలిపారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.




నిజామాబాద్ జిల్లాలో ఫ్లెక్సీల కలకలం కొనసాగుతోంది. రెండో రోజు కూడా ఫ్లెక్సీలు వెలిశాయి. అయితే ఈ సారి మరోవర్గం ఈ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసింది. భారాస హామీలకు సంబంధించిన రైతు రుణమాఫీ, నిరుద్యోగ భృతి, రెండు పడక గదుల ఇళ్లు, ఉచిత ఎరువులకు సంబధించి వ్యంగంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌తో పాటు నిజామాబాద్ నగరంలో నిన్న పసుపు రంగు ఫ్లెక్సీలు పెట్టిన ప్రతి చోటా ఈరోజు పోటాపోటీ ఫ్లెక్సీలు ఉంచారు.




# నిరుద్యోగ అంశంపై కలిసి పోరాడదామని పిలుపు

హైదరాబాద్ : భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిలకు వైతెపా అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఫోన్ చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగ అంశంపై కలిసి పోరాడదామని ఈ సందర్భంగా ఆమె కోరారు.

ఇందుకోసం ఉమ్మడి కార్యాచరణ సిద్ధం చేద్దామని.. ప్రగతి భవన్‌కు మార్చ్ పిలుపునిద్దామని సూచించారు. 'కేసీఆర్ మెడలు వంచాలి అంటే ప్రతిపక్షాలు ఏకం కావాలి. కలిసి పోరాటం చేయకపోతే ప్రతిపక్షాలను తెలంగాణలో బతకనివ్వరు' అని షర్మిల అన్నారు. ఉమ్మడిగా పోరాటం చేసేందుకు షర్మిలకు బండి సంజయ్ మద్దతు తెలిపి.. త్వరలో సమావేశం అవుదామని చెప్పారు.

నిరుద్యోగుల విషయంలో ఉమ్మడి పోరాటానికి పూర్తి మద్దతు ఇస్తామని ప్రకటించారు. దీనిపై రేవంత్‌రెడ్డి స్పందిస్తూ.. ప్రతిపక్షాలు కలిసి పోరాటం చేయాల్సిన సమయం ఏర్పడిందన్నారు. పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.




శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్‌కు గ్యాంగ్‌స్టర్ల నుంచి బెదిరింపులు వచ్చాయి. దీంతో ఆయన ముంబయి పోలీసులకు ఫిర్యాదు చేశారు. జైల్లో ఉన్న గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి తనకు ఈ బెదింపులు వచ్చాయని ఆయన ఆరోపించారు. పంజాబ్ గాయకుడు సిద్ధూ మూసేవాలా మాదిరిగానే తననూ చంపేస్తామని వారు హెచ్చరించారని రౌత్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. "లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరుతో కొందరు నాకు ఫోన్ చేసి బెదిరించారు. దిల్లీకి వస్తే ఏకే-47 తుపాకీతో కాల్చి చంపేస్తామని వారు హెచ్చరించారు. మూసేవాలాకు పట్టిన గతే నాకూ పడుతుందన్నారు. దీనిపై నేను పోలీసులకు ఫిర్యాదు చేశా" అని రౌత్ మీడియాకు తెలిపారు. అయితే ఈ విషయంపై తాను ఫిర్యాదు చేసినా.. రాష్ట్ర ప్రభుత్వం దీన్ని తీవ్రంగా పరిగణించట్లేదని ఆయన ఆరోపించారు. "గతంలోనూ నాకు ఇలాగే బెదిరింపులు వచ్చాయి. కానీ రాష్ట్ర హోం మంత్రి ఇది కేవలం స్టంట్ అని కొట్టిపారేస్తున్నారు. ప్రతిపక్ష నేతల భద్రతను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు" అని రౌత్ దుయ్యబట్టారు. కాగా.. రౌత్ ఫిర్యాదుపై ముంబయి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బెదిరింపులు వచ్చిన ఫోన్ నంబరును ట్రేస్ చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ఓ అనుమానితుడిని అరెస్టు చేసి విచారిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా.. ఇటీవల మరో గ్యాంగ్‌స్టర్ గోల్డీ బ్రార్ నుంచి బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌కు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే.




## ప్రధాని చేతుల మీదుగా రెండో దశ ప్రారంభానికి ద.మ రైల్వే ఏర్పాట్లు

హైదరాబాద్ : నగరంలో ఎంఎంటీఎస్ రెండో దశ కూత పెట్టేందుకు రంగం సిద్ధమవుతోంది. లక్షలాది ప్రజల సంవత్సరాల నిరీక్షణకు తెరపడే సమయం ఆసన్నమైంది. నగరంలో ఏ మూల నుంచి అయినా మేడ్చల్ వెళ్లడం ఇక కష్టం కాదు.. అలాగే మేడ్చల్ నుంచి నగరంలో ఏ ప్రాంతానికి వెళ్లాలన్నా వ్యయప్రయాసలుండవు. ఎంఎంటీఎస్ ఎక్కి 40 నుంచి 50 కిలోమీటర్ల దూరం సైతం కేవలం రూ.10-15 టిక్కెట్‌తో ప్రయాణించవచ్చు. ఈ నెల 8న ప్రధానమంత్రి ఎంఎంటీఎస్ రెండోదశను లాంఛనంగా ప్రారంభించి మేడ్చల్-సికింద్రాబాద్-ఉందానగర్, మేడ్చల్-సికింద్రాబాద్-తెల్లాపూర్ ఎంఎంటీఎస్ రైళ్లను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నట్టు సికింద్రాబాద్ డీఆర్ఎం ఏకే గుప్తా చెప్పారు.

**తగ్గనున్న ప్రయాణ ప్రయాస..** మేడ్చల్-ఉందానగర్ 55 కిలోమీటర్ల దూరం ఉంది. మేడ్చల్ వైపు నుంచి వచ్చేవారు గతంలో సికింద్రాబాద్‌కు వచ్చి అక్కడి నుంచి ఎంఎంటీఎస్‌లో వెళ్తుండేవారు.

మేడ్చల్ నుంచి లింగంపల్లికి 52 కిలోమీటర్ల ప్రయాణానికి రెండు, మూడు గంటలు పట్టేది. ఇప్పుడు ఎంఎంటీఎస్ రెండోదశలో భాగంగా ఎంఎంటీఎస్ రైళ్లు పరుగులు పెడితే కేవలం గంటలో ప్రశాంతంగా చేరుకోవచ్చు. మేడ్చల్-తెల్లాపూర్ మధ్య సికింద్రాబాద్ మీదుగా రైళ్లు నడిపించాల్సి ఉంది. అలాగే మేడ్చల్-ఉందానగర్ మధ్య సికింద్రాబాద్ మీదుగా కొనసాగాల్సి ఉంటుంది.

# ఏప్రిల్ 8, 9న ఎస్ఐ, ఏఎస్ఐ తుది రాతపరీక్షలు



హైదరాబాద్ : రాష్ట్రంలో పోలీసు ఉద్యోగాల భర్తీకి నియామక ప్రక్రియ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఎస్ఐ, ఏఎస్ఐ ఉద్యోగాలకు సంబంధించిన తుది రాతపరీక్షల తేదీలను తెలంగాణ స్టేట్ లెవల్ పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డుఖరారు చేసింది. ఏప్రిల్ 8, 9వ తేదీల్లో ఈ రాతపరీక్షలను నిర్వహించాలని నిర్ణయించింది. ఎస్‌సీటీ ఎస్ఐ, ఏఎస్ఐ పోస్టులకు 8వ తేదీన ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అర్థమెటిక్, మెంటల్ ఎబిలిటీ, మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 వరకు ఇంగ్లీష్ లాంగ్వేజ్ పేపర్ పరీక్షలను నిర్వహించనున్నారు. ఎస్‌సీటీ ఎస్ఐ(సివిల్) పోస్టులకు 9వ తేదీన ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జనరల్ స్టడీస్, మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 వరకు తెలుగు, ఉర్దూ లాంగ్వేజ్ పేపర్ పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను ఏప్రిల్ 3వ తేదీ ఉదయం 8 గంటల నుంచి 6వ తేదీ అర్ధరాత్రి 12 గంటల వరకు సంబంధిత వెబ్‌సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవచ్చు.

# సిట్ విచారణకు హాజరైన టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్




హైదరాబాద్: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ప్రశ్నపత్రాల లీకేజీ కేసులో సిట్ విచారణ కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి, ఐఏఎస్ అధికారి అనితా రామచంద్రన్ ఈరోజు విచారణకు హాజరుకావాలని 160సీఆర్పీసీ కింద సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలో అనితా రామచంద్రన్ సిట్ కార్యాలయానికి చేరుకొని విచారణకు హాజరయ్యారు. ఆమె వాంగ్మూలాన్ని అధికారులు నమోదు చేస్తున్నారు. ప్రశ్నాపత్రాల లీకేజీ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రవీణ్.. అనితా రామచంద్రన్ వద్ద పీఏగా పని చేశారు. దీంతో ప్రవీణ్ గురించి అనితా రామచంద్రన్‌ను సిట్ ప్రశ్నించనున్నట్లు తెలుస్తోంది.

ప్రశ్నాపత్రాల తయారీ, భద్రత, ఉద్యోగ నియామక పరీక్షలకు సంబంధించిన వివరాలను సైతం సిట్ అడగనున్నట్లు సమాచారం. గ్రూప్-1 ప్రశ్నపత్రం లీకేజీకి సంబంధించి వందకు పైగా మార్కులు సాధించిన వారిలో ఇప్పటివరకు వంద మందిని సిట్ అధికారులు విచారించి వారి వాంగ్మూలాలు నమోదు చేశారు. మిగిలిన 21 మందిని రెండు మూడు రోజుల్లో ప్రశ్నించనున్నారు. ఇప్పటివరకు ప్రశ్నపత్రం లీక్ చేసిన ప్రవీణ్, రాజశేఖర్, వాటి ద్వారా పరీక్షలు రాసిన వారు సహా మొత్తం 15 మందిని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.

Printed, Published and owned by VISHWANATH V, Printed at Ratan Graphics D.No. 2-3-703/7, Ameerpet, Hyderabad - 500013 Telangana State and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State. Editor : VISHWANATH V, M.A. Journalism
Rni Title Code No. TELTEL02115, Phone No. 8977598262, Email Id : garudavartha@gmail.com